చందా విషయములు
ఆంధ్ర దిన పత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రూ.	అ.	పై.
ఆరున్నర నెలకు ...	26	0	0
మూడు నెలలకు ...	13	8	0
ఒక నెలకు ...	6	12	0
నెల చందా ...	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

కె. వీ. రావుగారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 163 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 14-9-1956 Reg. No.M. 1118 6 పేజీలు 1 అణా

బ్రిటన్ అమెరికాలు నిరంకుశ ధోరణిని వదులుకోవాలి

సూయజ్ సమస్య:

కాలవ వాడకందార్లను కూడగట్టుకొని ఈజిప్టుపై దాష్టీకం చేయాలని పథకం

బ్రిటన్ ఫ్రాన్సు అమెరికాల కొత్త కృపి: శాంతి అంటే ఇది కాదని ఈడెన్‌పై కార్మిక సభ్యుల కేకలు

లండన్, సెప్టెంబరు 12: సూయజ్ కాల్వద్వారా నౌకల ప్రయాణానికి సంబంధించిన బాధ్యతలను వహించడానికి, ఆ కాల్వను వాడుకుంటున్న దేశాలతో ఒక సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు నిశ్చయించుకొన్నట్లు అందుకోసం ఈ మూడు రాజ్యాలూ కృషి చేస్తున్నట్లూ బ్రిటిష్ ప్రధాని సర్ ఆంతోనీ ఈడెన్ నేడు కామన్సుసభలో ప్రకటించారు.

ఈ సంఘంతో ఈజిప్టు సహకరించంపోయినా, ఈ సంఘం కార్యకలాపాలకు అడ్డుతగిలినా, 1888 ఏర్పాట్లను ఈజిప్టు భంగంచేసినట్లే అవుతుందనీ, అటువంటిది జరిగితే తాము తగు చర్యలను అవలంబింపవలసి వస్తుందని ఈడెన్ ఈజిప్టును హెచ్చరించారు.

ఈ ప్రకటన, అసలు ఈ [illegible] కార్మిక పక్షానికి నచ్చలేదు [illegible] ఈడెన్ ఈ ప్రతిపాదన [illegible] "ఇది ఈజిప్టును రెచ్చగొడుతుంది, "యుద్ధానికా నెయ్యి" [illegible] అని కేకలు [illegible] అందాక తిరస్కరించారు. [illegible] ప్రధానమంత్రి [illegible] ఉపసంహరించుకోవలసి వచ్చింది. [illegible] వ్యక్తపరచారు.

తొలికగా కూలె ఇసుక వంతెన

గఫార్‌ఖాన్ అన్నట్లు ఆరోపణ

లాహోరీ, సెప్టెంబరు 12: పాకిస్తాన్ ఒక ఇసుక వంతెనవంటిది. ఇది తొలికగా కూలిపోతుంది" అని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 1948 'మే' లో వ్యాధి అనేచోట పుష్యమిస్తూ అన్నట్లు ఆయనపై తెచ్చిన అభియోగం విచారణలో నేడు ఫజ్‌లుల్ అజీం అనే ఒక హెడ్ కానిస్టేబుల్ సాక్ష్యమిచ్చాడు.

న్యాయమూర్తి ప్రశ్నకు సమాధానమిస్తూ భారత-పాకిస్తానుకు ఒకే పారిస్వాతంత్ర్యం వచ్చినా, భారతి దేశంతో సమస్యల్ని పరిష్కరించుకోగలిగిందని, పాకిస్తాన్ యింకా కొట్టుమిట్టాడుతోందని కూడా శ్రీ బాద్షాఖాన్ పుష్యమించినట్లు తమకు తురుగని అజీం చెప్పాడు.

శరణార్థులుగా వచ్చిన జాగీర్దారులు పాకిస్తాన్‌పై అభ్యర్థం వహించారని వారికి నిజంగా 'శిక్షణ' అనులు జరిపే వుద్దేశం లేదని శ్రీ బాద్షాఖాన్ విమర్శించారట.

కోర్ట్-ఎ-ఫ్టహాన్ నాయకుడు ఖాన్ అబ్దుల్ సమద్ ఖాన్ గత ఫిబ్రవరిలో బన్నులో అభ్యంతరకరమైన ప్రసంగం చేశాడన్న నేరానికి ఆయనపై నేడు అభియోగం దాఖలు చేశారు.

శాంక మంత్రి జాన్ ఫాస్టర్ డలెస్‌ను కలుసుకొని సూయజ్ వ్యవహారం చర్చించారు. ఈ సమావేశంలో చదవలు ఆంగ్లో-ఫ్రెంచి ప్రతిపాదనలను గురించి జరిగాయో, లేక వేరే వివరాలపై జరిగాయో తెలియదని భారతి రాయబారి కౌశాంబ్లాడియోగ్యోగులు అంటున్నారు.

సమితికి ప్రస్తుతం పోరు

ఇక ఈ వ్యవహారాన్ని సమితిముందు వుంచాలా అనే విషయమై బ్రిటన్, ఫ్రాన్సులు ఇదమిద్దమని ఒక భావానికి వచ్చినట్లు కన్పించదు. కామన్సులో మాట్లాడుతూ ఈ సమస్యను "ఈ పట్టున సమితికి తీసుకుపోవాలన్న ఉద్దేశం కూడు లేదు. అయితే భద్రతా మండలి అధ్యక్షునికి మాత్రం ఈ సంగతిని తెలియజేశాము", అని సర్ ఆంతోనీ అన్నారు. ఆయన ఈ మాటలు అన్న ఇంగ్లండులో అమెరికాలో సమితిలోని బ్రిటిష్ శాశ్వత ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్, భద్రతామండలి అధ్యక్షుడు ఎమిలోన్యూనెజ్ పోర్చుగోరు ఒక ఉత్తరాన్ని అందజేశారు. ఇది బ్రిటన్ ఫ్రాన్సులు సమిష్టిగా వ్రాసిన ఉత్తరం. ఇందులో కల్నల్ నాసర్ లండన్‌లో జరిగిన పథకాలూకు 18 రాజ్యాలు తయారు చేసిన తీర్మానాన్ని తిరస్కరించాడని, అందువల్ల పరిస్థితి తీవ్రం కావడమే గాక, శాంతిభద్రతలకు ఉపద్రవకారిగా తయారవుతున్నదని నివేదించుకున్నారు.

బ్రిటిష్ ఫ్రెంచి ప్రతినిధులు వెళిపోయిన మరో అరగంటలో ఈజిప్టు ప్రతినిధి శ్రీ ఓమార్ తాత్సి వచ్చి భద్రతామండలి అధ్యక్షుని కలుసుకున్నారు. వీరిద్దరి ముఖ్య సమావేశాలు 20 నిముషాల సేపు నడిచాయి. అనంతరం పత్రికావిలేఖరులు, "మీరు ఏమి మాట్లాడారు" అని ప్రశ్నించగా, ఈజిప్టు ప్రతినిధి "సూయజ్ నుగురించి కాదు" అని సమాధానం ఇచ్చారు.

ఆ తర్వాతి భద్రతామండలి అధ్యక్షుడు శ్రీ గ్యూనెజ్, సమితి కార్యదర్శిని కలుసుకున్నారు. తర్వాతి విలేఖరుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ సూయజ్ వ్యవహార చర్చకు ఇప్పుడు భద్రతామండలి సమావేశం అవసరమని చెప్పారు.

"బ్రిటన్, ఫ్రాన్సులు ఆనాటి సమావేశం కావాలని కోరలేదు. అయితే పరిస్థితి మారితే మండలి సమావేశం అవసరం కావచ్చు" అని శ్రీ గ్యూనెజ్ వివరించారు.

దుష్టశాయిత్వం

బ్రిటన్, ఫ్రాన్సులు [illegible] ప్రతిపాదనలు సత్యమైనవికావు అన్న భావం ఢిల్లీలో ప్రబలంగా కన్పిస్తున్నది. సూయజ్ కాల్వమీద పెత్తనాన్ని దాన్ని వాడుకునే రాజ్యాల సంఘం చేతుల్లో పెట్టాలన్న భావం భారత ప్రభుత్వానికి ఎంతమాత్రం నచ్చలేదనీ, వారు దాన్ని హర్షించలేదనీ తెలుస్తున్నది. ఈ ఏర్పాటులో ఈజిప్టు సార్వభౌమాధికారాన్ని హరించాలన్న ఆలోచన ఉంది. అదికాక దేని మూలముగా ఆసియా ఆఫ్రికా దేశాలుమన్నీ,

(5 వ పేజీ 1 కాలం చూడుడు)

సూయజ్ వాడకందార్ల కూటమి ఏర్పాటుకూడదని శ్రీనెహ్రూ హెచ్చరిక

అంతర్జాతీయ అవసరాలకు భంగంరాదని ఈజిప్టు ఇచ్చినహామీగమనార్హంఅనిపాశ్చాత్యులకుహితవు

ఢిల్లీ, సెప్టెంబరు 13: సూయజ్ కాలవ వాడకం కూటమిని ఏర్పాటుచేయాలని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు తీసుకున్న నిర్ణయం, ఈజిప్టుపై నిరంకుశంగా ప్రవర్తించ తలపెట్టడమే అవుతుందనీ, దీనిఫలితం తీవ్రఘర్షణ అనీ శ్రీ నెహ్రూ హెచ్చరిక చేశారు.

బ్రిటిష్ ప్రధాని చేసిన ప్రకటన విషాదకరమైనదనీ, దీనిమూలంగా ఇక సంప్రదింపులకు అవకాశం లేకుండా పోతున్నట్లు కనిపిస్తున్నదనీ ప్రధాని అన్నారు. శాంతియుత పరిష్కారానికి ప్రయత్నం చేయడానికి ఇప్పటికీ కాలంమించిపోలేదని హితవు చెప్పారు.

"మెంజీస్ సంఘ దౌత్యానంతరం, అంతర్జాతీయ అవసరాలను దృష్టిలో ఉంచుకొనే వ్యవహరిస్తామని ఈజిప్టు ప్రభుత్వం చేసిన ప్రకటన, పరిష్కారానికి అనువుగా ఉన్నదనీ, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని నేను శ్రీ ఈడెన్‌కు చెప్పాను" అని శ్రీ నెహ్రూ వెల్లడిచేశారు.

పాశ్చాత్య నావికులను కాలవప్రాంతంనుంచి ఉపసంహరించడంవల్ల వాడకందార్లకు ప్రయోజనంకలగదనీ, బ్రిటన్ అమెరికాలు సంప్రదింపులకు అనుకూలంగా తమ ప్రవర్తనను తీర్చి దిద్దుకోవాలనీ శ్రీ నెహ్రూ విజ్ఞప్తిచేశారు.

శ్రీ నెహ్రూ యింకా యిలా చెప్పారు: జరిగినదేదో జరిగింది. కానీ చివరకు శాంతి సమకూరుతుందనే ఆశిస్తున్నాను. ఇందులో ఎవరో ఒకరిని సంతృప్తిపరచాలనిగానీ ఒకరు తిగ్గాలనిగానీ—ఆ ప్రసక్తే లేదు. కానీ అందరికీ గౌరవప్రదంగా మాత్రం పరిష్కారం సాధ్యం. అంతర్జాతీయ ఒడంబడికలను శాంత్యతిలను లక్ష్యపెట్టకపోవడం యెంతో అనుచితమో.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ లోక్‌సభలో సూయజ్ వ్యవహారాన్ని గూర్చి చేసిన ప్రసంగం పూర్తిపాఠం ఈవిధంగా వుంది:

"సూయజ్‌ను గూర్చిన సమాచారం అంతా అంతర్జాతీయ్యాతి, ఒకటి రెండు రోజులు ఆగి ఈ విషయాన్ని గురించి మాట్లాడితే మనుకున్నాను. ఇప్పుడు బ్రిటన్‌లో కామన్సుసభలో యూనైటెడ్ కింగ్‌డం ప్రధానమంత్రి చేసిన ప్రకటన ఏమిటో పత్రికలలో మాత్రమే నూచాము. అయితే ఇవ్వాళ్టతో మన పారిమెంటు వాయిదా పడిపోతోంది. కొంతికాలంవరకా విషయాన్ని కలుసుకోవడం, ఈ ప్రకటన చెయ్యడం పడకపోవచ్చునని, ఇప్పుడే చెప్పవలసిన రెండుమాటలు చెప్పదలచుకున్నాను.

"సూయజ్ కాలువ విషయంలో మంతనాలద్వారా పరిష్కారం కుదర్చాలని మనం గట్టి ప్రయత్నం చేస్తున్నాము. ఆ సంగతిఅంతా పథివారికి తెలిసిందే. ఈ సమస్య శాంతియుతంగా కాక మరోవిధంగా పరిష్కరించడానికి ఎప్పుడూ వీలులేదు. అట్లా అయితేనే అనుకున్న ఫలితాలు కలుగుతాయి. కాకపోతే యెవరూ ఏమీ చెప్పలేని ఘోరమైన విపర్యాసాలకు దారి ఏర్పడుతుంది.

లండన్‌లో సూయజ్ సభ జరిగిన సప్పుడు ఈ వ్యవహారాన్ని సమాలోచనల ద్వారా పరిష్కరించుకు నేటట్లు చూడాలని మనం గట్టి ప్రయత్నం చేశాము. అంతేకాదు, కొన్ని ప్రతిపాదనలుకూడా చేశాము. శ్రీ లంక, ఇండొనీషియా, రష్యాలు మన ప్రతిపాదనలను బలపరిచాయి. సభికులచ్చిన అధికసంఖ్యాయులు పరిపద్ధతిని అనుసరించారు. అది అంతా మీకు తెలిసిందే.

ఇప్పుడు సర్ ఆంథోనీ ఈడెన్ కామన్సు సభలో చేసిన ప్రసంగం పత్రికలలో పడింది. అపడిదాన్ని బట్టి, అమెరికా, బ్రిటను, ఫ్రాన్సుప్రభుత్వాలు ఏమి చేయదలచుకున్నది పూర్తిగా అవగతం చేసుకోవాలంటే సాధ్యంకాదు. సంపూర్ణ అధికారిక పాఠాలు మనముందు వుండాలి. అయితే అబయటికి తెలుస్తున్నంతలో వారి ఆలోచనలు అవ్వి, ముఖ్యంగా సూయజ్ కాలువ వాడకం యొక్క స్వాతంత్ర్యాన్ని వాడకందార్లిహక్కులను నిల్పడానికి వీరు చేస్తున్న ఆలోచనలు, ఎంతతిక్కవగా భావించి వాటి ఆశ్చర్యకరంగా వున్నాయి ఇందువల్ల కల్గేవి ప్రశ్నాసాలు ఘోరంగా వుంటాయి.

ఇందులో ఒక్క విషయం స్పష్టంగా వుంది. ఇప్పుడు వీరు తలపెట్టిన పని ఒప్పందంతో, సహకారంతో అంగీకారంతో పుట్టుకువచ్చిందికాదు ఏకపక్ష పంథాంతమాత్రమే దీనికివుంది. అనతిలో వారి అంగీకార అంగీకారాలతో

(4వ పేజీ 4 కాలం చూడుడు)

అవసరాలు తగ్గిస్తే ధరలు పడిపోతాయి

కేంద్ర ఆర్థికమంత్రి ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 13: ధరలు తగ్గాలంటే ప్రజలు అవసరాలు తగ్గించుకొనడమే ఉత్తమమార్గమనీ, అధిక ధరలు చెల్లించడానికి ప్రజలు నిరాకరిస్తే ధరలు తగ్గిపోగలవనీ, ప్రభుత్వం ఎలాంటి తీవ్రచర్యలు తీసికొన్నా ఈ సమస్యను పరిష్కరించలేదనీ లోక్‌సభలో నిన్న ద్వితీయ ప్రణాళికపై జరిగే చర్చలో జోక్యం కల్పించుకొని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పారు.

ధరలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరిస్తూ ఆర్థిక మంత్రి ఇలా అన్నారు: "వస్తువుల ధరల పెరగడంవల్ల దేశంలో అసంతృప్తి అధికం అవుతోంది. ఈ విషయాన్ని ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా పరిశీలిస్తోంది. వస్తువుల ధరలను నిర్ణయించడం, అవసరమైతే పంపకంలో కూడా కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టడం మొదలైన చర్యలను తీసికొని అధిక ధరలను అరికట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆహార ధాన్యాలను అమితంగా నిల్వచేయాలనికూడా ప్రభుత్వం నిర్ణయించింది. ఐతే, అధిక ప్రమాణంలో ఆహార ధాన్యాలను కొనడం, రేషనింగు ప్రవేశపెట్టడం వంటి చర్యలను తీసికోవాలని ప్రభుత్వం భావించడంలేదు. ప్రభుత్వం తీసికొనే అన్ని చర్యలకన్నా, మంచిమార్గం ప్రజల సహకారం. ప్రజలు ఆహార, వస్త్రాల ఉపయోగం తగ్గించుకొంటే, ధరలు తగ్గిపోతాయి. ప్రజలు అవసరాలను సాధ్యమైనంత అధికంగా తగ్గించుకొని, ధరలను అరికట్టడంలో ప్రభుత్వంతో సహకరించాలి. ప్రజలు అధిక ధరలను చెల్లించడానికి నిరాకరిస్తే, అభ్యుదయ నిరోధనలు పరిష్కారమైన సమాధానం చెప్పవచ్చు. పైగా ధరలు వాటంతట అవే తగ్గిపోతాయి. ఐతే ఇలా అవసరాలు కలకాలం తగ్గించుకోవలసిన పనిలేదు. ఆహార వస్త్రాల ఉత్పత్తి కార్యక్రమాలు భారీఎత్తున సాగుతున్నాయి. "మానవునకు" పౌష్టికమైనంత వరకూ కృషి జరుగుతోంది. కాని వ్యవసాయం ఋతువవనంమీద ఆధారపడి ఉంది అన్న విషయాన్ని మాత్రం మరచిపోకూడదు. ఐనా, ప్రజలు తమ అవసరాలను కొంతకాలంపాటు వాయిదా వేసుకోవడం అంత కష్టమైన పని కాదు. ఈ వ్యవధిలో ప్రభుత్వం అధిక బట్టను ఉత్పత్తిచేయడానికి తగిన చర్యలు తీసుకుంటుంది."

"కార్మిక తరగతి ధరల సూచికలో గతసంవత్సరం జూన్‌నుంచీ ధరలు నూటికి 28 వంతులు పెరిగాయి. ఈ సంవత్సరం ద్రవ్య చలామణీ అధికంగా వుంది. పని మందగించిన కాలంలో కూడా మామూలుకన్నా, చలామణీ ఎక్కువగా ఉంది. పైగా ఈమధ్య విదేశాలకు చాలా యెగుమతి చెల్లింప

4వ పేజీ 3 వ కాలం చూడుడు)

కొల్లేరు ముంపు నివారణకు వెంటనే సమగ్ర పథకం అమలు

కైకలూరు మహాసభలో శ్రీ గోపాలరెడ్డి హామీ

వరద నివారణ పథకాలకు ప్లానింగు కమీషన్‌చే 3½ కోట్లు మంజూరు

గుడివాడ, సెప్టెంబరు 12: కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలలో యేటా వేలాది ఎకరాల పంట నాశనంచేసే, కొల్లేరు ముంపును, కొల్లేటిలోపడే వివిధ ఉపనదుల వరదలను అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే ఒకసమగ్రమైన పథకం అమలు జరుపుతుందని, ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, పై రెండు జిల్లాల రైతు ప్రతినిధులకు హామీ యిచ్చారు.

ఈ సమగ్ర పథకాన్ని రాష్ట్రప్రభుత్వం ఖరారుచేసి ప్లానింగు కమీషన్ ఆమోదానికి పంపుతుందని, చెబుతూ, మనరాష్ట్రంలో, వరద నివారణ పథకాలకు ప్లానింగు కమీషన్ 3½కోట్లు కేటాయించిందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

నిన్న కైకలూరు రహదారిబంగళాలో రైతు మహాసభలో, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల శాసనసభ్యులు, ఈ రెండుజిల్లాలలో కొల్లేరు ముంపువల్ల, కొల్లేటిలో పడే, వివిధ నదుల వరదలవల్ల ఏటా సంభవిస్తున్న నష్టం వివరిస్తూ, తక్షణం ఈ వరదల శాశ్వతనివారణకు ప్రభుత్వం చర్య తీసుకోవాలని విన్నవించారు.

ఈ సభలో, చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్, అడిషనల్ చీఫ్ ఇంజనీరు శ్రీ [illegible] వి. వరదరాజరావు, విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎం. ఇ. హనుమన్న, ఏలేశ్వరం సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ శివసుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం, గుడివాడ డిప్యూటీకలెక్టరు శ్రీ పి. రామలింగేశ్వరరావు, వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు ఎం. పోలయ్య, గోదావరి పడమటిమండలం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎస్. సుబ్బారావు, విజయవాడ స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జి. సుబ్బారావు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన సుమారు 20 మంది శాసనసభ్యులు శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, వెల్లంకి విశ్వేశ్వరరావు, ఎ. వి. సుబ్రహ్మణ్యం, కమ్మిల్ల అప్పారావు, పి. పద్మనాభేశ్వరరావు, ఎం. ఆర్. అప్పారావు, కె. వి. రమణయ్య నాయుడు, వి. కూర్మయ్య, ఎం. రాజేశ్వరరావు, కొడాలి వెంకటరత్నం, పేట భాపయ్య, అల్లూరి బాపినీడు, మూల్పూరి రంగయ్య, సి. హెచ్. వి. పి. మూర్తిరాజు, జి. జగన్నాథరాజు, పుసులూరి కోదండరామయ్య, శ్రీమతి సి. అన్నమ్మరాజు, శీర్ల బ్రహ్మయ్య, నంబూరి శ్రీనివాసరావు ప్రభృతులు పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యదర్శి మల్లారెడ్డి శేషగిరిరావు, తూర్పుకృష్ణా కాంగ్రెసు కార్యదర్శి గుండలి వెంకటకృష్ణారావు, మూకల వీరరాఘవయ్య, గుడివాడ పురపాలక సంఘాధ్యక్షుడు ఎం. వి. ఎస్. బ్రహ్మానందం, రాష్ట్రకాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ కటారి సత్యనారాయణ జిల్లా కిసాన్ సమ్మేళనం నాయకుడు శ్రీ వై. భాస్కరరావు, రాష్ట్ర సేవాసంఘం కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఎస్. ప్రసాదరావు, శ్రీ బి. వి. రావు, కాజ వెంకటరామయ్య, లింగం వెంకటకృష్ణయ్య, కైకలూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు జి. రామచంద్రరావు, కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరావు, రాజనాల సుబ్బారావు, మాగంటి అంకినీడు మొదలైన కాంగ్రెసు నాయకులుకూడా హాజరైనారు.

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, యీ సమావేశంలో చర్చలు చాలా ప్రయోజనకరంగా ఉన్నందుకు సంతోషం వెల్లడించారు. కొల్లేరు ముంపువిషయాలు, అందులో కలిసే, వగులు వరదలను అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే అవసరమైన సమగ్రపథకాన్ని అమలు జరుపుతుందని, హామీ యిచ్చారు. ఈ సమగ్రపథకాన్ని ప్రభుత్వం ఖరారు

2 వ పేజీ 2 వ కాలం చూడుడు

ఆంధ్రరాష్ట్ర అమ్మకపు పన్ను చెల్లించు వర్తకుల మహాసభ 20-9-56

ప్రదేశము: శ్రీకన్యకాపరమేశ్వరీవారి సత్రములో (గుంటూరు.)
అధ్యక్షులు; శ్రీ మద్ది సుదర్శనము ప్రెసిడెంట్ ఇండియన్ చేంబర్ ఆఫ్ & కామర్స్ - గుంటూరు.
విషయము: 21-9-56 వ తేదీన గుంటూరులో శ్రీ గౌ॥ బెజవాడ గోపాలరెడ్డిగారికి మెమొరాండం సమర్పించుట. అందరు రా ప్రార్థన.
(సం) తెల్లాకుల జాలయ్య, ఆహ్వాన సంఘము & ప్రెసిడెంట్ గుంటూరు జిల్లా నేత్స్‌టాక్స్, అసెస్సీస్ ఎసోసియేషన్. గుంటూరు, 11.9.56.

బేరన్ పొగాకు - ఒక సలహా

ఇతర దేశములలోనున్నూ, మనదేశములోనున్నూ, సిగరెట్లు తయారుచేయువారు చేసి పొగాకులో మంచి నాణ్యమును కోరుచున్నారు. చెఱువులలో, పల్లపు పొలములలో, పండించబడు పొగాకు రంగునిలవను కనుకనున్నూ, చవిటి పొలములలో పొగాకుకు రంగు నిలువక పోవుటయేగాక కొల్పు ఉండదు. గనుకను, అట్టి పొగాకును కొనరు. కనుక రైతులు ఈ ముఖ్య విషయమును గమనికలో ఉంచుకొని అట్టి ప్రదేశములలో పండించకుండా ఉండుట వారికిన్నీ, దేశమునకున్నూ మంచిది.

ది ఇండియన్ టొబాకో ఎసోసియేషన్,
గుంటూరు.

గొప్ప సందేశమిచ్చే రామాయణాంతర్గతమైన మహోజ్వల పౌరాణిక కథ

ముక్తి ఫిలిమ్స్ పతివాగకన్య

"పాతివ్రత్యప్రభావంతో ప్రపంచాన్నే గడగడ లాడించిన పరమసాధ్వి పావన చరిత్ర"

నటించినవారు: నిరూపరాయ్, మనోహర్ దేశాయ్, పహిపాల్, ఎస్. ఎన్. త్రిపాఠి మున్నగువారు
డైరెక్షన్ కుమారి మంత్రివేతి: బాబూభాయ్ మిస్త్రీ సంగీతం: ఎస్. ఎన్. త్రిపాఠి
ఈ చిత్రం మీపట్టణాన్నంతా అట్టహాసముతోముంచుతుంది.



నేడే విడుదల
శ్రీ విజయాకే సినిమా — వెలూరు
శ్రీ రామా టాకీస్ — రాజమండ్రి
శ్రీ వెంకటేశ్వరటాకీస్ — చెరాలి

త్వరలో విడుదల కానున్న కేంద్రాలు
శ్రీ మారుతీ సినిమా — విజయవాడ
సెలెక్టు టాకీస్ — విశాఖపట్టణం
లీలా మహల్ — విజయనగరం

ఆంధ్రా
★ చిత్రా రిలీజ్ ★

క్రీడారంగం

పదివేల మీటర్ల పరుగు

వి. కూక్ కొత్తప్రపంచ రికార్డు

లండన్, సెప్టెంబరు 11: రెండు మాసాలక్రితం హంగేరియన్ ఎస్ బి హారాస్ నెలకొల్పిన రికార్డును 12 4 సెకండ్లు తేడాతో అధిగమించి, పోలియట్ యువకుడు వి. కూక్ ఇవాళ పదివేల మీటర్లలో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

కూక్ ఈ ఘనతను సులభాయాసంగా సాధించాడని మాస్కో రేడియో పేర్కొన్నది.

మాస్కో సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలో, కూక్ ఈ దూరాన్ని, 28 నిముషాల 30.4 సెకండ్లలో పూర్తిచేశాడు.

ఐ హారాస్ (హంగరీ) రెండుమాసాలక్రితం నెలకొల్పిన రికార్డుకన్న ఇది 12 4 సెకండ్లు మెరుగు. ఐ హారాస్ రికార్డుకు ఇంకా ధ్రువీకరణ జరుగలేదు. ధ్రువీకరించిన రికార్డు ఇప్పటికి జెకోస్లావాకి ఒలింపిక్ చాంపియన్ ఎమిల్ జటోపెక్ దే. 1954 జూన్‌లో జటోపెక్ అందు కొన్న ఆ ప్రపంచ ప్రమాణం 28 నిముషాల 54 2 సెకండ్లు.

స్త్రీల వాలీబాల్ పోటీలు

రష్యాకు ప్రపంచ చాంపియన్‌షిప్

పారిస్, సెప్టెంబరు 12: స్త్రీల వాలీబాల్ ప్రపంచ పోటీలలో రష్యా ఇవాళ జెకోస్లావాకియాను ఓడించి, గతసంవత్సరం సాధించిన చాంపియన్‌షిప్‌ను తన ఏడుకూడా నిలబెట్టుకుంది.

ఈ పోటీలో రష్యా 15-13. 15.8, 15.5 తో జెక్ జట్టును ఓడించింది.

మదరాసు, సెప్టెంబర్ 12: పంజాబు వ్యవసాయ మంత్రి శ్రీ సర్దార్ సింగ్ నిన్న మదరాసు జంతు ప్రదర్శనశాలను చూడటానికి వెళ్లినప్పుడు ఆయన జేబు లోనుంచి సుమారు 800 ఎత్తరో అపహరించబడ్డట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కడపకు అదిడినల్ డిస్ట్రిక్టుమునసబుకోర్టు
S. C. 81/56

వాది: పెద్దపల్లి అంజనేయరాజు.
ప్రతివాది: తెలగిరాల భగవన్నారాయణ.

ఈ నెంబరు దావా 20-9-56 తేదీన ప్రతివాది పోజరకు నిమిత్తం వాయిదా అయియున్నది. ఆరోజు ఉదయం 10 గంటలకు వచ్చి కోర్టుఎదుట హాజరై అక్షేపణ తెలియపరచవలసి ఎడల పరోక్షముందు దావా తీర్మానించబడును.

వై. రాజగోపాలరావు,
వాది అడ్వకేటు.

శ్రీ వలేటి కృష్ణయ్య ఒరియంటల్ మిడిల్ స్కూలు గంగవరం కావలెను

పైస్కూలుకు ఒక సంస్కృత ఉపాధ్యాయుడు ఒక డ్రిల్లు మాష్టరు కావలెను. సంస్కృత ఉపాధ్యాయుడు విద్యాప్రవీణ పరీక్ష ప్యాసు అయి ఉండవలెను. జీతం గవర్నమెంటు స్కేలు ప్రకారం యివ్వబడును. వివరములకు:

కె. వి. సుబ్బారావు, సెక్రటరీ మిడిల్ స్కూలు, గంగవరం వైయా ఇంకొల్లు, గుంటూరుజిల్లా.

పోస్టు ఖాళీ

మెడికల్ కాలేజీ, గుంటూరులో ఒక ప్లంబర్ పోస్టుకు ఈదినుండి సంతకి దాకరునిచే 30.9.56 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. అర్హతలు, వయస్సు పరిమితి:- వయస్సు 25 ఏండ్లలోపున నుండవలెను.
2. ఒక రిగిస్టర్డ్ ప్లంబర్ వద్ద 3 వ ఫారం ప్యాసయియుండవలెను.
3. సెంట్రల్ పాలీటెక్నిక్, మద్రాసునందు 2 సం॥ కోర్సు పూర్తి చేసి, నిర్ణయించబడిన పరీక్ష ప్యాసయి యుండి, కోర్సు అభ్యసించు కాలములో అభ్యర్థి ఏలెక్ట్రికల్ ప్లంబర్ వద్దగాని లేక శానిటరీ ఇంజనీర్ లేక ఏశానిటరీ ఇంజనీరింగ్ కాంట్రాక్టరు వద్ద నైనా ఎపరెంటిస్ పొందియుండవలెను.

గుంటూరు 7-9-56. } (సం) డి. జె. రెడ్డి, ప్రిన్సిపాల్.

పెండరు నోటీసు

మచిలీపట్నం హిందూకళాశాల ఆవరణలోని పల్లపు ప్రదేశములను మట్టితో పూడ్చుటకు సీల్డు టెండర్లు నియమిత ఫారములో ఐందరు హిందూకళాశాల మానేజింగు కమిటీ కార్యదర్శిగారిచే వారి ఆఫీసులో 24-9-56 తేదిన సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడి ఆతేది సాయంకాలము సం 4 30 లకు కమిటి ఆఫీసులో తెరవబడును. పదరు పని యొక్క షెడ్యూలు, టెండరు డాక్యుమెంటులు గం 4 0.0 లు కళాశాల ఆఫీసులో చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము ఎంతిమాత్రము రిఫండు చేయబడదు. ప్రథమ ధరావతు రు 300/- అదనపు ధరావతు రు 300/- ఏ కారణములు చెప్పకనే టెండరు అన్నిగాని, కొన్నిగాని నిరాకరించుటకు అధికారము ఈ కింద నిర్కి ఉంచుకోవడమైనది.

మచిలీపట్నం } సెక్రటరీ
ది 10-9-56. } మానేజింగు కమిటీ, హిందూకళాశాల.

కొల్లేరు ముంపు: శ్రీ గోపాలరెడ్డి హామీ

(1వ పేజి 5వ కాలం తరువాయి)

చెప్పి ప్లానింగు కమిషన్ ఆమోదానికి పంపుతుందని చెప్పారు. రాష్ట్రంలో వరదలనివారణ పథకాల అమలుకు, ప్లానింగుకమిషనీ 33 కోట్లు ప్రత్యేకించిందని ముఖ్యమంత్రి పలికించారు. అభివృద్ధిపన్ను ద్వారా ను, తదితర రాబడులను, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల రైతులు, యీ పథకాల అమలు సహాయపడేందుకు సిద్ధంగా ఉన్నందుకు హర్షిస్తున్నారని అన్నారు.

5 కోట్ల పథకం

ఉప ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలు అనేక దశాబ్దాలుగా, వరదల వల్ల నానా యిక్కట్లపాలవుతున్నందుకు, విచారము, తమ సానుభూతి ప్రకటించారు. కొల్లేరు ముంపు అందులో కలిసే నదుల వరదల కాళ్వతి నివారణకు, రు 5 కోట్లు ఖర్చుయ్యే పథకం ఒకటి తయారైందని, ఆ పథకాన్ని అమలు జరపడానికి తక్షణం అవసరమైన చర్యలు తీసుకొనవలసి జరుగుతున్నదని తెలియజేశారు. శాసనసభ సభ్యులు చేసే సూచనలను, సలహాలను, ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని, యీ పథకం త్వరలోనూ ఖరారు అవుతుందని చెప్పారు. వరదలవల్ల బాధపడుతున్న ప్రజలు, కొంచెం ఓపికపట్టి, కాళ్వతంగా ముంపు నివారణకు ప్రభుత్వం చేసే కృషితోడ్పడాలని, విన్నవించారు.

అడిషనల్ చీఫ్ ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావు, కొల్లేరు ముంపు నివారణకు సంబంధించిన 11 పథకాలను—అనగా. బుడమేటి మళింపు, బుడమేటి రిజర్వాయర్, బుడమేటి వరదకట్టలు, తమ్మిలేరు రిజర్వాయరు, తమ్మిలేరు వరదకట్టలు, ఉప్పు టేరు వెడల్పు గట్టు పెంపకం, ఎర్రకాల్వ రిజర్వాయర్ పైటేరు రిజర్వాయర్, పులిటేరు రిజర్వాయరు, రామిలేరు రిజర్వాయి, సుంజేరు రిజర్వాయరు—వివరించి, సమగ్ర పథకాలను అమలు జరుపడానికి 4 కోట్ల 70 లక్షలు అవుతుందని చెప్పారు. ఆ పథకాలవల్ల కలిగే ప్రయోజనాలను వివరపరచారు.

శాసన సభ్యులందరూ, ఏకగ్రీవంగా, కొల్లేరుముంపు నివారణ సమగ్రపథకాన్ని, తక్షణం అమలు జరపాలని, కొట్టేటేలో పడే నదుల వరదలను అరికట్టాలని కోరారు. ఈ పథకాలను అమలుజరపడానికి అయ్యే ఖర్చులో కొంత రైతులు యివ్వడానికి సిద్ధంగా ఉన్నారని, యిదివరకే తెలియచేసిన పథకాలను, ఏది ముందు ఏది వెనుక అనే మీమాంస పెట్టకోకుండా, వృథా కాలయాపన లేకుండా తక్షణం అమలు జరిపి, రైతులకు కలిగే నష్టాన్ని నివారించాలని అర్థించారు.

కొల్లేరు రైతుసభ

ఉప ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి ముఖ్య మంత్రి శ్రీ గోపాలరెడ్డి, శాసన సభ సభ్యులు, కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాల రైతు ప్రతినిధుల సమావేశంలో దర్పల పాలాంశాన్ని వివరించారు. కొల్లేరు ముంపు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు.

ఈ రెండు జిల్లాలలో రైతులు పడుతున్న అవస్థలు, వరదల నివారణకు తక్షణం చర్యలు తీసుకోవలసిన అవసరం ప్రభుత్వం గుర్తించిందని, అయితే చిక్కల్లా ప్రభుత్వానికి డబ్బు లేకపోవడమేనని, ఈ పథకాలను అమలు జరిపే, మార్గాలను అన్వేషిస్తున్నామని ముఖ్య మంత్రి చెప్పారు.

"ప్రభుత్వం యీ విశ్వాసం కలిగి, మీసాధక బాధకాల నివారణకు చేస్తున్న ప్రయత్నాలలో సహకరించండి. మీ రెండు జిల్లాలలో వరదల నివారణ పథకాలను పాధ్యమైనంత త్వరగా అమలు జరపడానికి శాశ్వతశిక్షణల కృషి చేస్తాను" అని శ్రీ సంజీవరెడ్డి హామీ యిచ్చారు.

శ్రీయుతులు గోపాలరెడ్డి. సంజీవరెడ్డి ఉప్పుటేరు వంతెన మీదుగా కోడంగి వెళ్ళి, అక్కడ ఉప్పుటేరు వెడల్పు చేయవలసిన స్థలాన్ని పరిశీలించారు.

తాడినాడివద్ద అల్లూరి సుబ్బరాజు, పరిసర గ్రామస్థులు, మంత్రులకు స్వాగతి మిచ్చి, వరదలవల్ల తమకు కలుగుతున్న కష్టాలు చెప్పుకొన్నారు. ఉప్పుటేరును వెడల్పు చేయడంతో పాటు, మిగతా పథకాలను అమలు జరపాలని కోరారు.

మంత్రులు తిరిగి సాయంత్రం 7 గంటలకు కైకలూరు వచ్చారు. గోపాలరెడ్డి కర్నూలు వెళ్ళారు. సంజీవరెడ్డి, కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటించే నిమిత్తం కైకలూరులోనే ఉండిపోయారు.

ప్రాధాన్య క్రమాన్ని బట్టి అమలు

ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, సెప్టెంబరు 13: కొల్లేటి ముంపు నివారణకు సమగ్రమైన పథకము తయారుచేసి, ప్రాధాన్య క్రమము నిర్ణయించి, ఒకదాని తరువాత ఒకటి అమలు జరుపుతామని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డి యీనెల 11 వ తేదీన బుక్కపేరు ముంపు ప్రాంతాలకు వెళ్లి శాసన సభ్యులను ఉద్యోగులను, కైకలూరులో సమావేశపరచి, ముంపు నివారణ గురించి చర్చించారు.

శ్రీ గుళ్ళపల్లి రామకృష్ణయ్య మృతి

తెనాలి, సెప్టెంబరు 10: సుప్రసిద్ధ దేశభక్తుడు శ్రీ గుళ్ళపల్లి రామకృష్ణయ్య ఈ నెల 8 వ తేదీన మరణించారు. వారివయస్సు 72 సంవత్సరాలు. ఈయనకు ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడూ ఉన్నారు.

చిన్నతనంలో నే తండ్రి చని పోవడంవల్ల చాలా కష్టపడి బి. ఏ ఎల్. టి వరకూ శ్రీ రామకృష్ణయ్య విద్యాభ్యాసంచేశారు. గుంటూరులోని ఎ. ఇ ఎల్. ఎమ్ పాఠశాలలో కొంతకాలం పనిచేశారు.

1919 లో మహాత్ముని సాయకత్వాన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని ఉద్యోగానికి రాజీనామా ఇచ్చారు. స్వాతంత్ర్యోద్యమంలో అయిదుసార్లు కారాగారవాసశిక్ష అనుభవించిన నిరాడంబరజీవి. "ది ఫీలాసఫీ ఆఫ్ ది న్యూమెస్టమెంట్" అనే గ్రంథం ఆంగ్లంలో వ్రాశారు ఆ ప్రతిప్రతి అనేకమంది ప్రశంసల నందుకున్నది.

తన ధర్మాన్ని నిర్వర్తించడమే తప్ప స్వాతంత్ర్యం సిద్ధించినతరువాత ఆయన ఎవరి సహాయమూ అపేక్షించ లేదు.

తెనాలిలో "తిలక్ విద్యాపీఠం," "ఆంధ్రకళాపరిషత్" అనే సంస్థలను ఏర్పాటుచేశారు. వీటిని పోషించడానికని స్వదేశీ గృహపరిశ్రమలను నెలకొల్ప సంకల్పించారు. ఆ కృషి ఫలితమే "నీల్-కాల్" సిరా. చాలా తక్కువ పెట్టుబడితో ప్రారంభించినా ఈ పరిశ్రమ ఇంతవరకూ నిలబడి రాణకువచ్చింది. ఈ పరిశ్రమవల్ల వచ్చిన ఆదాయంతో దాదాపు రు. 16 వేల నిధిని ఏర్పాటుచేసి "దేశభక్త విద్యార్థి వేతనములు" అను పేర ఉన్నతి విద్యనభ్యసించే ఉత్తమ విద్యార్థులకు ఉచిత వేతనాలను ఇచ్చారు.

స్వాతంత్ర్యం సిద్ధించినతరువాత, కాంగ్రెసు అంటే సిద్ధాంతరీత్యా అభిమానం ఎక్కువయినా రాజకీయాలకు దూరంగా ఉంటూ నిర్మాణకార్యక్రమంపట్ల ఎక్కువ శ్రద్ధవహించిన దేశభక్తులలో శ్రీ రామకృష్ణయ్య ఒకరు.

దొంగసారా స్వాధీనం

కర్నూలు, సెప్టెంబరు 17: మదిగ్రామంపై నిన్న డి. వై. యస్. పి. శ్రీ పి. గోపాలరెడ్డి తమ సిబ్బందితో దాడిచేసి 11½ గ్యాలన్ల దొంగసారా, 2016 గ్యాలన్ల పూట, 29 బట్టీలు వశపరుచుకొన్నారు.

న్యూయార్క్ దూది

అక్టోబరు వాయిదా ధరలు

న్యూయార్క్, సెప్టెంబరు 12: న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు కేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభి ధర	33 80
నేటి ముగింపుధర	33.76

కొల్లేటి ముంపు నివారణ పథకాలకు 450 లక్షల రూపాయిలు ఖర్చు అవుతుంది అని అంచనా వేయడమైనదని ముఖ్యమంత్రి చెప్పారు.

"సమావేశంలో, ఏ ప్రాంతానికి చెందినవారు, ఆ ప్రాంతపు పథకాన్ని ముందు అమలు జరపాలని అన్నారు. ఈ విషయం సభ్యుల అభిప్రాయాలు తీసుకొన్నాము. సమగ్రమైన పథకాన్ని తయారుచేసి డబ్బునుబట్టి అందరికీ అమలుజరుగవలసిఉంటుంది. ఇంజనీరు పరిశీలించి తయారు చేసే సమగ్ర పథకాన్ని ప్రాధాన్య క్రమము నిర్ణయించి కేంద్రం అమోదానికి పంపుతాము. మొత్తము పథకము అమలు జరగడానికి ఏడు, ఎనిమిది ఏళ్లుపట్టవచ్చు" అని ముఖ్యమంత్రి అన్నారు.

కొల్లేరు ముంపు నివారణ పథకంలో ఒకటైన బుడమేరు మళింపు పథకం అమలు జరుగుతున్నది. దీనికి 88 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. పోలే బుడమేరు మీద, యింకా రెండుపథకాలు ఉన్నాయి. అవి రిజర్వాయరు నిర్మాణము, కరకట్ట నిర్మాణము ఈ రిజర్వాయరు నిర్మాణము గురించి శాసన సభలోను, బయటా ఆందోళన జరుగుతున్న సంగతి పాఠకులకు తెలిసినదే. ఆ ఆందోళన ఫలితముగానే, యీ సమావేశము జరిగింది.

ఇదిగాక కొల్లేరు ముంపు నివారణ పథకము క్రింద ఉప్పుటేరు తమ్మిలేరు ఎర్రకాల్వ, పథకాలు వస్తాయి. వీనిలో కొన్నింటి పరిశీలన జరిగింది. మరి కొన్ని పరిశీలనలో ఉన్నాయి.

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి నిన్న రాగానే గవర్నరు శ్రీ త్రివేదిని కలుసుకొని సమావేశ వివరాలను విశదపరచినట్లు తెలిసింది.

అతిశయోక్తి లేకపోతే నాటకాలు ఆకర్షించవు

శ్రీ బూర్గుల అభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, సెప్టెంబరు 8: "సాంఘిక సమస్యలకు సంబంధించిన నాటకాల్లోను, ఇతర రచనల్లోను కొంత అతిశయోక్తి అంటూ ఉండకపోతే అవి ప్రేక్షకులను ఆకర్షించజాలవు. కేవలం వాస్తవికత, అతివాస్తవికత దృష్టితో వ్రాసే రచనల్లో ప్రజానురంజకత్వం తక్కువగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు, ఆంధ్ర యువతిమండలి హాలులో "ఇండియన్ నేషనల్ థియేటరు" ప్రదర్శించిన "అధికారి" నాటకప్రదర్శనం సందర్భంలో మాట్లాడుతూ అన్నారు.

[ప్రఖ్యాతి రష్యన్ రచయిత నికోలాయ్ గొగోల్ విరచితమైన "ఇన్‌స్పెక్టర్-జనరల్" ఆధారంగా శ్రీ గిడుతూరి సూర్యం "అధికారి" నాటకాన్ని తెలుగులో వ్రాశారు.]

"ఇన్‌స్పెక్టర్-జనరల్"లో ఆనాటి జారు ప్రభుత్వం క్రింద రష్యాలోని లోపభూయిష్టమైన పరిపాలన గూర్చిన వివరణ ఉన్నప్పటికీ, దీని ఇతివృత్తం నేటి మనజీవితానికి కూడా కొంతవరకు అన్వయిస్తున్నదని శ్రీ బూర్గుల అన్నారు. అతిశయోక్తి ఉన్నా అది వాస్తవాలనే ప్రదర్శిస్తున్నదన్నారు. గత కొద్ది సంవత్సరాలనుంచి హైదరాబాదులో నాటక కళాభివృద్ధికి ఇండియన్ నేషనల్ థియేటరు పేర కొందరు యువకులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

శ్రీ నివాసరావు, పన్నూరి రామారావు, తురగా కృష్ణమోహనరావు, వై. నర్సిరెడ్డి, కె. నరసింహారావు, కె. కౌమేశ్వరరావు, కె. సుబ్బారావు, ఎస్ శ్యామసుందర్, ఎమ్ వి. అప్పారావు, బి వై. సోమయాజులు, పి. పి. నాయుడు, ఎస్. ఆర్. కె. మూర్తి, కుమారి ఉమ, ఈ నాటకంలో నటించారు.

ఆంధ్ర మంత్రులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కళా వెంకటరావు, శ్రీ గౌతులచ్చన్న కూడా కొంతసేపు నాటకాన్ని చూశారు. ప్రదర్శనానికి శ్రీ బూర్గుల అధ్యక్షత వహించారు.

ఇదే నాటకాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో కూడా ప్రదర్శించారు.

పశ్చిమ కృష్ణా కిసాన్ సమ్మేళనం

విజయవాడ, సెప్టెంబరు 10: పశ్చిమ కృష్ణాజిల్లా కిసాన్ సమ్మేళన కార్యవర్గ సమావేశం నిన్న అధ్యక్షులు శ్రీ కొలాశు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జిల్లాపార్టీ కార్యాలయంలో జరిగింది.

శ్రీయుతులు పెద్ద వెంకటసుబ్బయ్య, బాలవీరంఘవయ్య, దివి సేని రామకోటయ్య, పర్వతి సేని వెంకటసుబ్బయ్య, కర్నాటి వీరభద్రయ్య చిగురువాటి వెంకటేశ్వరరావు, కరిశేది వీరభద్రయ్య, నీలంగాబియేలు, బి. వెంకటేశ్వరెడ్డిగార్లున్నూ ప్రత్యేక ఆహ్వానంపై రాష్ట్ర కిసాన్ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, కృష్ణాజిలా యువక రక్షక సమితి అధ్యక్షులు శ్రీ జి. విశ్వనాథంగార్లు తదితరులు హాజరైనారు.

తాలూకా సంఘాలను యేర్పాటు చేయడానికి యీ క్రిందివారిని సమావేశకర్తలుగా నియమిస్తూ ఆయా తేదీలలో తాలూకా సభ్యులను సమావేశపరచి కార్యనిర్వాహక వర్గముల ఎన్నికలు జరిపించవలసినదిగా కోరడమైనది.

తాలూకాల సమావేశకర్తలు:-

నందిగామ తాలూకా-శ్రీ కరిశేది వీరభద్రయ్య 21-9-56 నందిగామలో సమావేశం.

విజయవాడ తాలూకా-శ్రీ చిగురుపాటి వెంకటేశ్వరరావు సెప్టెంబరు 22 న విజయవాడలో సమావేశం.

గన్నవరం తాలూకా-శ్రీ వాకిళ్ల వెంకటసుబ్బారావు 24 న ఉయ్యూరులో సమావేశం.

నూజివీడు తాలూకా-శ్రీ పర్వతి సేని వెంకటసుబ్బయ్య 25 న నూజివీడులో సమావేశం.

తిరువూరు తాలూకా-శ్రీ కర్నాటి వీరభద్రయ్య ది 26 న తిరువూరులో సమావేశం.

జగ్గయ్యపేట తాలూకా-శ్రీ బి.పాపిరెడ్డి 28 న జగ్గయ్యపేటలో సమావేశం.

పొన్నూరు ఆర్యవైశ్య భజనసంఘం

పొన్నూరు, సెప్టెం 10: పొన్నూరు ఆర్యవైశ్య భజన సంఘం ప్రథమ వార్షికోత్సవ గణపతి ఉత్సవాలు ఈ నెల 8, 9, 10 తేదీలలో జరిగినవి. ఈ మూడు రోజులూ హరికథలు, పాటకచ్చేరీలూ జరిగినవి. గణపతి మహిమను వివరిస్తూ శ్రీ ఆలపాటి సాంబశివరావు ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ లేబరుపార్టీ

పొన్నూరు, సెప్టెం 10: ఆంధ్రప్రదేశ్ లేబరుపార్టీ కార్యవర్గం సమావేశం శ్రీ ఇ. మనోహరం అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు టి. అమృతరావు, కె. సూర్యప్రకాశరావు, పి. హనుమంతయ్య, కీలం కోటయ్య, జాలారి జోసఫ్, పి. ప్రకాశం, వి. దేవదానం గారలు సమావేశానికి వచ్చారు.

హైకోర్టుశాఖా న్యాయస్థానాన్ని గుంటూరులో ఏర్పాటు చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, రెండవ పంచవర్ష ప్రణాళికను విమర్శించుతూ తీర్మానించారు. శ్రీ అమృతరావు వందన సమర్పణ చేశారు.

ప్రణాళిక వారోత్సవం

హైదరాబాదు, సెప్టెంబరు 8: పంచవర్షప్రణాళిక వారోత్సవం సందర్భంలో కలవగడ్డ కేంద్ర ప్రాథమిక పాఠశాలావరణలో సభ జరిగింది. నగర పాలకసంఘం స్వాతంత్రసభ్యుడు శ్రీ రెబ్బ అంజయ్య అధ్యక్షతి వహించారు. వారు కాంగ్రెస్ సమితి అధ్యక్షుడు శ్రీ శంకరసింగ్ వర్మ, శ్రీ లక్ష్మణమూర్తి, శ్రీ ఫహీమ్ ఉపన్యసించారు. సభికులుముందు కేశవగిరి, అలియాబాదు, మంగీర్ గంజ్, జంగం మెట్టుగుండా ఊరేగింపు చేశారు.

మహబూబునగర్ రైలుప్రమాదానికి గురియైనవారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

రంగా కిసాన్ యాత్రా స్పెషల్

గుంటూరు, సెప్టెంబరు 10: రంగా కిసాన్ యాత్రా ప్రత్యేక రైలు అక్టోబరు 10 న గుంటూరునుంచి బయలుదేరి దక్షిణ భారతంలో పర్యటించి నవంబరు 10 వ తేదీకి గుంటూరు చేరి తిరిగి వస్తుంది. శ్రీయుతులు బి. వి. శివయ్య, ఎస్. వీరాచారిగారలు అధ్యక్ష కార్యదర్శులుగా ఈ యాత్ర సన్నాహాలుగా నిర్వహణకు ఒక సంఘం ఏర్పాటయింది.

సభలు-సమావేశాలు

పశ్చిమ గోదావరిజిల్లా యువజన కాంగ్రెసు రాజకీయ ఖైదీలనికి మహాసభలు నవంబరు 4, 5, 6, 7 తేదీలలో పాలకొల్లులో జరుగుతాయి.

రోడ్లు, బస్సులలో ఏబిక్కట్టి బాగున్నా మంచిదే

ప్రయాణికుల సౌకర్యాల పరిశీలనకు త్రైపాక్షిక సంఘం

గుంటూరు, సెప్టెంబరు 9: "రోడ్లు కొత్తవై బస్సులు పాతవయినా ఫరవాలేదు. బస్సులు కొత్తవై రోడ్లు అంత సంతృప్తికరంగా లేకపోయినా ఇబ్బంది లేదు. కాని రెండూ అధ్వాన్నంగా ఉంటే ప్రయాణికుల అసౌకర్యం సంగతి వేరే చెప్పనవసరం లేదు. బస్సుప్రయాణికుల సౌకర్యాల పరిశీలనకు యజమానులూ, ప్రభుత్వప్రతినిధులూ, కండక్టర్లూ, డ్రైవర్లకు త్రైపాక్షిక సంఘాన్ని నియమిస్తే బాగుంటుంది." అని గుంటూరుజిల్లా బస్సుప్రయాణికుల మహాసభను ప్రారంభించుతూ రవాణాశాఖమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అన్నారు.

సభకు శ్రీ బలూరి బసవరాజు అధ్యక్షతి వహించారు. శ్రీయుతులు ఉన్నవ లక్ష్మీనారాయణ, గుళ్ళపల్లి పున్నయ్య శాస్త్రి. తెల్లాకుల జాలయ్య, మద్దసుందరాసం, రోడ్ రవాణాశాఖ కమిషనరు శ్రీ సయ్యద్ అహమ్మద్ మొదలయినవారు సభికు వచ్చారు.

బస్సు ప్రయాణీకుల అసౌకర్యాలను ప్రచారంచేసి ప్రభుత్వానికి తెలియచేసేందుకు ఇటువంటి సభలు అవసరమని సభికులకు స్వాగతం చెబుతూ శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అన్నారు.

సభను ప్రారంభించుతూ, తమ అనుభవంలో ప్రయాణీకుల అసౌకర్యాలను, మంత్రి వివరించి ఇట్లా చెప్పారు: "బస్సు ప్రయాణీకుల సౌకర్యానికి విశ్రాంతి మందిరాలు గాని, మరుగుదొడ్లు కాని లేవు ప్రయాణీకుల సౌకర్యాల అభివృద్ధికి బస్సుల యజమానులూ, ప్రభుత్వ ప్రతినిధులూ, డ్రైవర్లూ, కండక్టర్లతో త్రైపాక్షిక సంఘాన్ని ఏర్పాటుచేస్తే బాగుంటుంది. పంచాయతీలలో బస్సులపన్నులు వసూలు చేస్తున్నారేగాని సౌకర్యాలు మాత్రం లేవు. పనివారికి ఇబ్బందులేమైనా ఉంటే కార్మికసంఘాలద్వారా పరిష్కరించుకోవచ్చు కాని, ప్రయాణీకులనుమాత్రం కష్టపెట్టబడ్డని విజ్ఞప్తి."

"బస్సురవాణా పరిశీలను రెండవ పంచవర్ష ప్రణాళికాకాలంలో జాతీయం చేయమని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాని, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతి ఈ సమస్యను పునః పరిశీలించవలసి వస్తుంది. గ్రామాలకుకూడా రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయిందటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. పాత బస్సులను తీసివేసి కొత్తవాటిని వెయ్యాలి. రోడ్లుబాగుండి బస్సులు సరిగ్గా లేకపోయినా ఫరవాలేదు. బస్సులు బాగుపడి రోడ్లు త్రిప్తికరంగా లేకపోయినా ఇబ్బంది లేదు. కాని, రెండూ అధ్వాన్నంగా ఉంటే ప్రయాణీకుల అసౌకర్యం సంగతి ఇక చేతే చెప్పనవసరం లేదు"

ప్రజాభిప్రాయం అవసరం

హైదరాబాదులో బస్సు రవాణా పద్ధతిని ఆధ్యక్షోపన్యాసంలో శ్రీ బలూరి బసవరాజు వివరించారు. ప్రయాణీకుల అసౌకర్యాలను ప్రజాసంస్థలు ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి ప్రజాభిప్రాయం, సహకారం అవసరం అన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "బస్సు ప్రయాణీకుల సమస్యలకు సంబంధించిఅంతిమవరకూ రోడ్లు ముఖ్యం. రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలి. అజ్జనం, దారిద్ర్యం ఎక్కువగా ఉన్నా భూమి సంస్కరణలు, బస్సు రవాణాసౌకర్యాల విషయంలో ఆంధ్రకంటే హైదరాబాదురాష్ట్రంలో అభివృద్ధిని సాధించింది. ఈ ప్రాంతప్రజల ప్రతిభావిశేషంవల్ల తమ కంటే మేలు జరుగుతుందని హైదరాబాదు ఆంధ్రులు ఆశిస్తున్నారు."

"తెలంగాణాలో ఖనిజసంపద ఎక్కువ. వాటిని ఆంధ్రప్రదేశ్‌లో సద్వినియోగంలోకి తెచ్చి వ్యవసాయిక, పారిశ్రామిక కాభ్యున్నతిని సాధించవచ్చు. కనుక ఆంధ్రప్రదేశ్‌లో సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలనే మన మందరం కోరుకోవాలి."

అటుతరువాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు, శ్రీ మంతెన వెంకటరాజు, శ్రీయుతులు కొమ్మారెడ్డి వెంకటరెడ్డి, సంద్యల శ్రీనివాసరావు, పి. పు[illegible] పెట్టిగారులు ప్రసంగించా[illegible]

గుంటూరు పట్టణ బస్సు అయిదారు మెట్లకు విస్తృతం [illegible] వలసిన అవసరాన్ని వివరించుతూ ఆహ్వాన సంఘం కార్యదర్శి శ్రీ బి. కృష్ణమూర్తి వినోదికను చదివారు.

గుంటూరుజిల్లా బస్సు ప్రయాణీకుల సంఘానికి శ్రీ మంతెన వెంకటరాజు అధ్యక్షుడుగా ఎన్నికయినారు.

గుంటూరు పట్టణానికి 8 మైళ్ళలోపు గ్రామాలన్నింటికీ నగర బస్సులను విస్తృతం చేయించమని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

గుంటూరు-తురుమెళ్ళ; గుంటూరు-పరుచూరు; గుంటూరు-అమరావతి-తెనాలి-చెరుకుపల్లి; తెనాలి-బల్లభాపురం; సత్తెనపల్లి-అద్దేపేట; సత్తెనపల్లి-నరసారావుపేట రోడ్లమీదుగా ఎంటనే బాగు చేయించమని మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు. బస్సుల నిలయాలలో ప్రయాణీకులకు విశ్రాంతి మందిరాలూ, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయించమని కోరుతూ మరొక తీర్మానం చేశారు. బస్సు రవాణా పరిశ్రమను జాతీయం చేయించమనీ, రెండవ పంచవర్షప్రణాళిక కాలంలో గ్రామాలన్నింటికీ రోడ్లను వేయించమనీ కోరారు. గుంటూరు-కొరిటపాడు రాజబాట లో రైలుమార్గం వద్ద వెంటనే ఓవర్ బ్రిడ్జి కట్టించవలసిన అవసరాన్ని భారత ప్రభుత్వానికి నచ్చచెప్పమని రాష్ట్ర ప్రభుత్వానికి వేరొక తీర్మానంలో విజ్ఞప్తిచేశారు.

లండన్‌లో భారత గ్రంథాలయం

రాజ్యసభలో శ్రీ మాలి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: లండనులోని భారత కార్యాలయ గ్రంథాలయం స్వాధీనపరచుకునే విషయమై బ్రిటిష్ ప్రధాని శ్రీ ఈడెన్‌తో శ్రీ నెహ్రూ లండ

సిం ధి యా

రంగూన్‌కు ముద్రాసు

సం. వి. "జలనాథ"

సెప్టెంబరు మద్రాసు నుంచి 15-9-56 బయలుదేరును ప్రయాణీకులు ఎక్కుటకు ఏర్పాటు పొడ్డు వద్దన॥ 1.30 కి ప్రారంభమగును స్టీమరు పా॥ 4 గంటలకు బయలుదేరును.

ఏజంటు:

కే. సి. వి. షేక్‌మహమద్ కాదర్ & కంపెనీ,

41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.

తంతి:"JALANATH" ఫోన్ 4972/8

* శాంతి కనులకరము * శాస్త్రోక్తి నవు శుద్ధముగా రిష్ట శాంతి విధానాలు విపులము, వెల రు. 8/- పోస్టేజి రు. 1-6-0.

* మహాపూర్ణ రత్నావళి. 1124 ప్రమాణ శ్లోకములు. తెలుగు తాత్పర్యం. 408 పేజీలు ధర రు. 2-8-0 పోస్టేజి రు. 1.

M. G. Subbaraya Sastri & Sons, 16, Krishna Agraharam, Madras-1.

మద్రాసులో రోజూ

పిలెట్టు 8 ఆటలు; సన్ 3 ఆటలు

భరణీవారి చింతామణి (తెలుగు)

తారాగణం: భానుమతి, ఎన్. టి. రామారావు, జనుకి, రేలంగి, రంగారావు

అతిమూత్ర వ్యాధి

నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ప్రతి ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని బారిపడినవారు ఆరోగ్యకారోగ్యమృత్యువుకు వస్తువుమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతగ్గి, లేక చక్కెరలేకుండా మూత్రం బయటి వెడలుట, దురద మొదలైనవి. వీనన్ బారమ్ అనేక వంద రూపాయలు పరిశోధనల ఫలితంగా తయారు చేయబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవవేళ మూడవ రోజు మూత్రంలోచక్కెర తగ్గింది. అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది. మూడురోజుల వాడకం మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి వేరు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

ఇండియా ఫార్మసీ రు. 6-12-0 బాటిల్ పోస్టేజి ఉచితము.

ఎవెరీ లేబరేటరీ, (A. P.) కాట్రా సెం. 5కో, కలకత్తా.

అక్షరాలు ప్రజలు వాడునది/

సూర్యముఖుకు-సరళమైనకు

జామా ఆయిల్ అమర్‌కోస్ అనగా గ్లూకోస్ పౌడర్ దప్పుహమునకు టలమునకు

జామా ఆయిల్ & రబ్ జలుబుకు, దగ్గుకు తలనొప్పులకు

అమరచంద్ జోభాచంద్

కడపట్టు RB. 618 మదరాసు-3

పాశ్చాత్యుల విజ్ఞానం తప్ప

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగం

గుంటూరు, సెప్టెంబరు 7: "పాశ్చాత్యులు చెప్పే చరిత్ర, వారి శాస్త్ర విజ్ఞానం, తర్కశాస్త్రం (లాజిక్) అంతా శుద్ధ తప్పు. వారికి సరియైన ఆలోచనే లేదు. మన వేదాలలో విద్యుచ్ఛక్తి ప్రసారం గురించి చెప్పారు అర్జునుడి పేరు చెపితే దాని ప్రసారం అగిపోతుంది" అని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నిన్న హిందూకళాశాల వివిధ విద్యాసంఘాల ప్రారంభం చేస్తూ తమ అభిప్రాయం వెల్లడించారు. శ్రీ వల్లభిశోస్యుల సుబ్బారావు అధ్యక్షతన వహించారు.

శ్రీ నారాయణరావు స్వాగతమిచ్చారు. శ్రీ ఎక్కిరాల కృష్ణమాచారి శ్రీ విశ్వనాథ సత్యనారాయణను పరిచయం చేశారు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రారంభోత్సవం చేస్తూ విద్యార్థుల భాషాభిమానాన్ని ప్రశంసించారు. తమ ప్రసంగం తెనుగు, ఇంగ్లీషు, చరిత్ర, పదార్థ విజ్ఞాన, రసాయనిక, శాస్త్రాల కన్నిటికీ సంబంధించి వుంటుందన్నారు. సూక్ష్మంగా అంతరంగికదృష్టితో విచారిస్తే యీ విషయాలన్నీ ఒకటేనన్నారు. ఇంకా యిలా చెప్పారు.

పాశ్చాత్య వ్యామోహం వదలలేదు

మన కింకా పాశ్చాత్య నాగరకతా వ్యామోహం వదలలేదు. ఇంగ్లీషు భాషను విడవలేకున్నాం. మన జాతికి నాయకులు పాశ్చాత్యవిద్యావిధానంలో పెరిగినవారే. కనుక మార్పులు ఎలా వస్తాయి? రావు. ప్రాచ్యవిధానంలో మార్పులు రావాలి."

"భాష ఏదయితేనేం భావం కదా ప్రధానం! అని కొందరంటున్నారు. అది పొరబాటు. భాషకు భావానికి అవినాభావసంబంధం వున్నది. పరస్పరం ఆశ్రయించుకొని వుంటాయి."

కొతినుంచి మానవుడా!

"పాశ్చాత్యులు కోతినుంచి మానవుడు వచ్చాడని సిద్ధాంతీకరించి అంగీకరింపజేశారు. ఇది శుద్ధ తప్పు. రెంటికీ లంకె లేదు. ఒక్కసారి విషయంలో తప్ప యీ క్రమజన్మసిద్ధాంతం నిలికిడికరించలేదు"

"సంస్కృతి సాహిత్య చరిత్రను పాశ్చాత్యులు వ్రాయడం మనం దానిని వేదంగా పరిగణించడం హాస్యాస్పదం. తమ అధిక్యాన్ని నిరూపించుకుని చేదుకు వారు పన్ని న ఉపాయం అది. ఇప్పుడు మనకు కావలసింది విస్తృత విజ్ఞానవిధానం కాదు. తీవ్రతమైన విద్య కావాలి. పాశ్చాత్య పుస్తకాలవారి లాభంకోసం పేర్చబడువు మనకువద్దు. పాశ్చాత్యుల యీ ప్రభావంవల్ల మన సంప్రదాయాల ప్రామాణికతను మనం కింకిస్తున్నాం."

"పాశ్చాత్యులకు సరియగు ఆలోచన లేదు. వారి చరిత్ర, శాస్త్రవిజ్ఞానం, అంతా శుద్ధ తప్పు వారి నాగరికత వారి వేదాంతంపై ఆధారపడివున్నది. వారి వేదాంతశాస్త్రం అతుకులబొంతి. వేదంలో విద్యుచ్ఛక్తి ప్రసారంగురించి చెప్పారు. అర్జునుడి పేరు చెపితే విద్యుచ్ఛక్తి ప్రసారం ఆగిపోతుంది. వ్యాసుడే అసలు శాస్త్రాన్ని కనిపెట్టాడు. ఎనిమిదిరకాలవాయువులు మన శాస్త్రాలలో చెప్పారు. ఈ వాయువుల పరిజ్ఞానం కలవారికి పిడుగువల్ల ప్రమాదం లేదు.

"నేటి పదువులు పొట్టకూటికే అలా కాక సంప్రదాయమైన మన విద్యలు శ్రద్ధగా చదువుకోవాలి. దేవుడున్నాడనే విశ్వాసంతో జీవితం సాధువవుతుంది. దేవుడు లేడనేవారి కొక లక్ష్యం లేదు."

"ఇంగ్లీషు భాషను మనదిగా మనం చేసుకున్నపుడు ప్రపంచాన్నే జయించగలం" శ్రీ పరీఖ్ బందనా అర్పించారు.

నూలుధరను తగ్గించాలి

చేనేత పారిశ్రామికుల విజ్ఞప్తి

నిడుబ్రోలు, సెప్టెంబరు 8: విపరీతంగా పెరిగిపోతున్న నూలు ధరలను తగ్గించే ఏర్పాటు చేయించమని భారత ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక చేనేత పారిశ్రామికులు తీర్మానించారు. సమావేశానికి శ్రీ ఎమ్. అంజనేయులు అధ్యక్షత వహించారు.

శ్రామికులు ఎక్కువగా ఉన్న పట్టణ గ్రామీణ ప్రాంతాలలో చవకగు కాణాలను ఏర్పాటు చేయించమని మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

చేనేత పారిశ్రామికులకు ప్రభుత్వం చేయవలసిన పథకాన్ని శ్రీ ప్రగడ కోటయ్య వివరించారు. మిల్లు వస్త్రాలపై అదనంగా సుంకం విధించాలని నిర్ణయించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియచేసి దీనికితోడు నూలు ధర తగ్గే ఏర్పాట్లుకూడా చేసే చేనేత పరిశ్రమకు ప్రయోజనం కలగవచ్చని శ్రీ కోటయ్య అన్నారు. శ్రీ డి. భావనఋషి వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో మరొక బ్యాంకు కొసం విజ్ఞప్తి

రాజమండ్రి, సెప్టెంబరు 11: ఈ పట్టణంలోని ఆర్కాట్ తోట రెండు వార్డులకూ కలిపి సహకార పద్ధతులలో బ్యాంకును ఏర్పాటు చేయించమని కోరుతూ సంక్షేమశాఖ మంత్రి శ్రీ గౌతు లచ్చన్నకు స్థానిక ఐ. ఎల్. టి. డి కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ కలబర్తి రామారావు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

మంత్రికి గోదావరి నీడనువద్ద పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ పోతుల వీరభద్రరావు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పలమూరి పోతిరాజు, శ్రీయుతులు బత్తిన సుబ్బారావు, పోలిశ వెంకటరావు, ముట్నూరి వెంకట సోమసుందరం, కాకరాల కామేశ్వరరావు, గూడ వీరాస్వామి రెడ్డి, కోటగిరి కొండలరావు మొదలైన అధికారులూ, కొండజాతుల సంక్షేమ శాఖాధికారి శ్రీ మహామంతు సాంబమూర్తి, సబ్‌కలెక్టరు శ్రీ బింజమూరి శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ సాంకేతికాధికారి తిరిపతిరావు అధికారులూ స్వాగతం చెప్పారు. మంత్రి ఇక్కడి నుంచి పిఠాపురానికి వెళ్ళారు.

రహదార్ల ఇంజనీరుకు వినతి

రాజమండ్రి, సెప్టెంబరు 10: రహదార్ల శాఖ ఇంజనీరు శ్రీ యస్. దుర్గాసాని రహదార్ల శాఖ పనివారి సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ మంచిరాజు చంద్రశేఖరం కలుసుకుని భద్రాచలం తాలూకాలో పనివారల తొలగింపు 9 మంది లారీ డ్రైవర్లు 4 గురు యితర సిబ్బంది తొలగింపు పట్ల ఆందోళన వెల్లడిస్తూ వారిని తిరిగి ఉద్యోగంలో చేర్చుకు చేటట్లు ఆదేశిమివ్వాలని కోరారు.

యంత్ర విభాగంలో పని చేస్తున్న వారిలో కొందరికి ఇంటి అద్దె భత్యం నిలిపివేశారనీ, దీనిని పూర్తిగా చెలించాలనీ కోతివారిని పెద్దజీతాలపైనియమించకుండా యోగ్యత, అనుభవం బట్టి ఈశాఖ సిబ్బందినుంచే ప్రమోషన్లు జరపాలని కోరారు.

శ్రీ దురానీ హామీతో వీటిని పరిశీలిస్తామని చెప్పారు.

పెదరావూరు గ్రంథాలయం

తెనాలి, సెప్టెంబరు 11: తెనాలి తాలూకా పెదరావూరు జి. ఎల్. ఎల్ గ్రంథాలయం ప్రథమ వార్షికోత్సవం శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. సాయంకాలం జరిగిన సభలో శ్రీ జమ్ములమడక మాధవ రామశర్మ ప్రసంగించారు 'దొంగాటకం' 'ఏకాభిప్రాయం' అనే నాటికలను శ్రీ వంకటగౌరీ శంకర్ నాట్యమండలి ప్రదర్శించారు. కృష్ణకుమారి బృందం భరతనాట్యం చేశారు. నాట్యమండలికీ భరతనాట్య ప్రదర్శనకూ గ్రంథాలయ పాలకవర్గం రజత పాత్రలను బహూకరించారు.

స్థానిక సంస్థల మంత్రుల సమావేశం

కర్నూలు, సెప్టెంబరు 11: ఈ నెల 14 వ తేదీన ఉదయమండలంలో జరగనున్న అంతర్రాష్ట్ర స్థానిక సంస్థల పరిపాలనాశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం రాష్ట్ర స్థానిక సంస్థలమంత్రి డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావు 12 వ తేదీన ఇక్కడనుంచి బయలు దేరుతున్నారు.

తిరిగి వచ్చేటప్పుడు 17 వ తేదీన అయన మెనూరులో ఉండి 18 వ తేదీన ఇక్కడకు చేరుతారు.

శిరివేలులో తంతిసౌకర్యాలు

కర్నూలు, సెప్టెంబరు 11: కర్నూలుజిల్లా శిరివేలులో ఈ నెల 7 వ తేదీనుంచీ పబ్లిక్ కాల్ ఆఫీసు వెలకొల్పివట్టు ఆంధ్ర తంతితపాలాశాఖ డైరెక్టరు కార్యాలయం ప్రకటించింది

కైకలూరులో టెలిఫోన్ సౌకర్యాలు

కైకలూరులో ఈ నెల 8 వ తేదీనుంచీ టెలిఫోన్ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు ఆంధ్ర తంతి తపాలాశాఖ డైరెక్టరు కార్యాలయం ప్రకటించింది.

గుంటూరు జిల్లాకలెక్టరు శ్రీ భగవాన్దాసు బదిలీఅయిపోతున్న సందర్భంలో తెనాలిలో, ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి అధ్యక్షతన సత్కారసభ జరిగింది. మొదటి వరసలోనివారు: స్టేటుబ్యాంకు ఏజెంటు శ్రీ జి. శ్రీరాములు. డా॥ సావిత్రి, శ్రీమతి భగవాన్దాసు, శ్రీ చంద్రారెడ్డి, శ్రీ భగవాన్దాసు, శ్రీ కె. యస్. కృష్ణమూర్తి, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ కె. సుబ్రహ్మణ్యం.

పార్లమెంట్ ఎన్నికలు

ప్రజాపార్టీ వైఖరి

తాడేపల్లిగూడెం, సెప్టెం 10: ఐక్య కాంగ్రెసు తరపున పార్లమెంట్ ఎన్నికలలో పోటీచేయడం ప్రజాపార్టీకి ఇష్టమేనని, అందుకు కాంగ్రెసు అంగీకరించకపోతే ప్రజాపార్టీ విడిగా పోటీచేసుందని శ్రీ యస్. కె. వి. కృష్ణారావు తెలిపారు.

రాష్ట్ర రాజకీయాలు, నాయకుని ఎన్నికతదితర వ్యవహారాలను శ్రీ తెన్నేటి విశ్వనాథంతో శ్రీ కృష్ణారావు చర్చించి వచ్చారు. శ్రీయుతులు బత్తిన రామకృష్ణారెడ్డి, వాడేపు గోపాలకృష్ణ, పెమ్మరాజు సుబ్బారావు, వై. వి. కృష్ణారావు, కోట వెంకటరంగం, పులివెల సీతారామయ్య, ఐ. సి. మల్లికార్జునరావు, పైడిమర్రి సత్యనారాయణ, చలంచర్ల సత్యనారాయణ కె. వి. సాంబశివరావు గారలు దర్శనలలో పాలొన్నారు. శ్రీ కృష్ణారావు ఇంకా ఇలా చెప్పారు: "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకుని ఎన్నిక సందర్భంలో ఆంధ్రశాసన సభ ఐక్య కాంగ్రెసు పార్టీ శాసనసభ్యులలో కొంతమంది సేకరించుకున్న సంతకాల వ్యవహారంతో ప్రజాపార్టీకేమీ సంబంధం లేదు. ఈ విషయమై పనిచేస్తున్న వర్గాలలో దేనినీ ప్రజాపార్టీ బలపరచదు. నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగడమే ప్రజాపార్టీ అభిమతం. ఒకవేళ పోటీ జరిగితే ప్రజాపార్టీ సభ్యులందరూ ఒకే ఒక అభ్యర్థిని బలపర్చుతారు. తాడేపల్లిగూడెంలో ఈ నెల 22 వ జరిగే సమావేశంలో గాని లేదా కర్నూలులో అక్టోబరు 8 వ తేదీన జరిగే సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పార్టీ నాయకుని విషయమై ప్రజాపార్టీ వైఖరి తుది నిర్ణయం జరుగుతుంది. ప్రజాపార్టీ తరపున తెలంగాణాకు ఒక రాయబారవర్గాన్ని పంపించాలని నిర్ణయించారు. ఈ నెల 22 న జరిగే ప్రజాపార్టీ సమావేశంలో రాయబారవర్గ నియామకం జరుగుతుంది."

శ్రీ కొత్తపల్లి వీరభద్రరావుకు సన్మానం

విజయనగరం, సెప్టెంబరు 8: మహారాజా కళాశాల ప్రాచ్యభాషా శాఖాధ్యక్షుడు శ్రీ కొత్తపల్లి వీరభద్రరావుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం "డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ" బిరుదం బహూకరించిన సందర్భంలో వారి గౌరవార్థం "ఆంధ్రా ఆర్టు ఎకాడెమి" లో ఒక సన్మానసభ జరిగింది. సభకు శ్రీ పెమ్మరాజు వెంకటరావు అధ్యక్షత వహించారు. ప్రథమంలో చిత్రకళాశాల తరపున శ్రీ బులుసు-జి-ప్రకాష్ సన్మానపత్రం చదివారు. శ్రీ అంట్యాకుల పైడిరాజు శ్రీ వీరభద్రరావును కాశ్మీర శాలువతో సత్కరించారు. శ్రీ పెమ్మరాజు వెంకటరావు, ఆర్. కృష్ణమూర్తి, ఆర్. అప్పలస్వామి, వసంతరావు, వెంకటరావు, చాగంటి సోమయాజులుగారలు ప్రసంగిస్తూ వీరభద్రరావుగారు తెలుగు సాహిత్యంపై జరిపిన అమూల్యమయిన కృషిని బహువిధాల కొనియాడారు. శ్రీ కల్యాణప్రసాద్ శర్మ హిందీలో ప్రసంగిస్తూ అభినందించారు. శ్రీ వీరభద్రరావు సన్మానానికి కృతజ్ఞత తెలియచేస్తూ ఇది తనకి జరిపిన సన్మానంగా కాకుండా, పెద్దల ఆశీర్వచనంగా స్వీకరిస్తానని అన్నారు. శ్రీ అంట్యాకుల పైడిరాజు వందనా అర్పించారు.

(స్వ. వి.)

బందరు తాలూకా ప్రాథమికోపాధ్యాయులు

బందరు, సెప్టెం 10: బందరు తాలూకా ఎయిడెడ్ ప్రాథమికోపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ కరిం సెట్టి వెంకటస్వామి నాయుడు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ అయిలూరి విశ్వేశ్వరరావు వార్షిక నివేదికను చదివారు.

శ్రీయుతులు పొట్లూరి సత్యయ్య, దేవరకొండ సనత్‌కుమార్ శెర్మగారలు ప్రసంగించారు.

అమలాపురంలో స్టేట్ బ్యాంకు

అమలాపురం, సెప్టెంబరు 10: అమలాపురంలో స్టేట్ బ్యాంకు శాఖకు శ్రీ కె. సత్యనారాయణరాజు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు నడింపల్లి రామభద్రరాజు; బి. భూషణం; ఆర్. రామానుజులు నాయుడు; యన్. నరసింహం; కె. కృష్ణమూర్తి; కె. వెంకటరత్నం; రాజమండ్రి స్టేట్ బ్యాంకు ఏజెంటు శ్రీ సోర్స్; ఆంధ్రా బ్యాంకు ఏజెంటు శ్రీ యమ్ బాపన్న; శ్రీ జి. వెంకటేశ్వరరావు; సతి మహాలక్ష్మి; నాదమని నాయుడు మొదలైనవారు సభకు వచ్చారు. సభకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ బి. భూషణం అధ్యక్షత వహించారు. శ్రీ సోర్సు ప్రసంగించిన తర్వాత సభికులకు స్వాగతం చెబుతూ అమలాపురం స్టేట్ బ్యాంకు ఏజెంటు శ్రీ పి. యస్. సంతానకృష్ణన్ ఇట్లా అన్నారు: "కేవలం డబ్బు బట్వాడా చేసే బ్యాంకుశాఖ 2 దశాబ్దాలుగా యిక్కడ పని చేస్తూ వచ్చింది. ఇంపీరియల్ బ్యాంకును స్టేట్ బ్యాంకుగా మార్చిన తరువాత 1956 డిసెంబరు ఆఖరులో మదరాసు మండలంలో స్టేట్ బ్యాంకుకు 23 శాఖలకు ఏర్పాటుచేయమని భారత ప్రభుత్వం సలహా చెప్పింది. వాటిలో ఇది 11 వది. 1957 లో ఇటువంటివి 30 శాఖలను ఏర్పాటు చేస్తారు. వ్యాపారస్థులకు సహాయపడే వాణిజ్యం బ్యాంకుగానే కాక రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో గ్రామీణ పరిమితి సౌకర్యాలను ఎక్కువ చెయ్యడానికి కూడా స్టేట్ బ్యాంకు కృషి చేస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో గిడ్డంగులను నిర్మించి, పంటల భీమా పథకం విషయమై తుదినిర్ణయాలు చేసిన తర్వాత వ్యవసాయ పనులు ప్రారంభమైనప్పటినుంచి కోతలు పూర్తయ్యేవరకూ తక్కువ వడ్డీకి రైతులకు స్టేట్ బ్యాంకు ధనసహాయం చేస్తుంది. వాణిజ్య బ్యాంకులూ, సహకార బ్యాంకులూ తక్కువ వడ్డీకి అప్పులు ఇవ్వడం, వాటి తిరుపునకు డబ్బు చెల్లించి, పుచ్చుకునే లావాదేవీలను కూడా స్టేట్ బ్యాంకు జరుపుతుంది. రైతులతోపాటు చిన్న పరిశ్రమలకు సహాయపడే పథకాన్ని కూడా తయారుచేశారు. పరిశ్రమల మండలి సహకారంతో ఈవిషయంలో స్టేట్ బ్యాంకు పనిచేస్తుంది. ఈ సందర్భంలో విజయవాడ, మదరాసు, కోయంబత్తూరులో ప్రయోగాత్మక పథకం అమలుజరుగుతున్నది. ఆ అనుభవాన్ని వారిలో ఎవరయినా కాంగ్రెసు బాంధవులుకాని వారని శ్రీ శివయ్య అనుకుంటే పొరపాటు. బడుగువారి చెవుక తిప్పడు బ్యాతిగల కాంగ్రెసు వారికి ఈ విధంగా సమాధానం చెప్పవలసి వచ్చినందుకు విచారపడుతున్నాను"

బహిరంగంగా కాంగ్రెసు ప్రతిష్ఠను గంగలో కలపుతూ కిసాన్ సంఘాన్ని శ్రీ శివయ్యవంటివారు బలపరిచితే తుదకు వారే విచారపడవలసి వస్తుంది. కిసాన అభ్యున్నతికి కాంగ్రెసుకంటే మరే ఇతర రాజకీయపార్టీ ఎక్కువ కృషి చేయలేదు. అటువంటి కాంగ్రెసు అంటే రైతులుగల గౌరవభక్తుల పట్ల ఎవరికీ సందేహంలేదు. అటువంటి పరిస్థితులలో రైతులలో కాంగ్రెసుకు గల ప్రాబల్యాన్ని ప్రశ్నించుతూ శ్రీ శివయ్యవంటి వ్యక్తులు ప్రకటనలు చేస్తున్నారంటే కాంగ్రెసులో నే ఉంటూ సంస్థకు చెరుపు చెయ్యాలని చూస్తున్నారని అనుకోవలసివస్తుంది."

"పోతే పురపాలకసంఘాల ఎన్నికల అనుభవాన్ని కాంగ్రెసు గుణపాఠంగా తీసుకోవాలని శ్రీ శివయ్య అన్నారు. ఆయనవంటి వ్యక్తులు కొందరు అస్తవ్యస్తంగా వ్యవహరించిన పురపాలక సంఘాలలోతప్ప మిగతాచోట కాంగ్రెసుకు అఖండవిజయం చేకూరింది. కనుక అవిషయమై కాంగ్రెసు సిగ్గుపడవలసిన అవసరమేమీ కనిపించదు"

కరాచీ, సెప్టెంబరు 12: పాకిస్తాన్ నుంచి గోవాకు బియ్యం ఎగుమతిమీద నిషేధం ఇంకా కొనసాగుతూనే వున్నదని అధికారికంగా నేడొక ప్రకటన వెలువడింది.





పరశవేది ఇనుమును బంగారముగా మార్చునని మన మందరమన్ను వినియున్నాము-కాని మనము అదిఅట్లు చేయబడుటను చూచియుండలేదు, లోహాలెల్ల వెంట్రుకలను నల్ల వెంట్రుకలుగా మార్చుటను మనము వినుటయేగాకుండా చూచి యున్నాము కూర,

లక్ష్మి

ప్రపంచమంతటా ప్రశంసించబడినట్టి సహజంగా వెంట్రుకలను నలువుజేయునది.

పోల్ ఏజంట్లు: ఎస్. ఎస్. కంపనీవారు అహమదాబాద్ 1.

ఏజంట్లు: పి. వీరోత్తమ్, అండ్, కా., బొంబాయి 2.

TEL

ఏజెంటు: జె. ఎల్ రాయ్ అండ్ కంపెనీ, 260, ఎస్ప్లనేడ్, మద్రాసు-1.

అందమైన స్త్రీలను చూచి అసూయపడవద్దు. అందానికి కీలకం మీ చేతుల్లోనే వుంది. క్రమంతప్పకుండా కేరళ చందనసబ్బువాడండి.

దాని పుష్కలమైన సురుగు మంచి సువాసన కలిగి, మీగడవలె వుంటుంది. అది మీ శరీరాన్ని మృదులపరచి అందంగా వుంచేటట్టు చేస్తుంది.

కేరళ చందన సబ్బు

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్ కోజికోడ్.

(శుద్ధమైన నూనెతో తయారు చేయబడింది)

మద్రాసు ప్రభుత్వ పరిశ్రమల వాణిజ్యశాఖలో ఒక విభాగము.

సరసాపురంలో మహిళా సంఘం

నరసాపురం, సెప్టెంబరు 10: పట్టణ మహిళలు బాలికల పాఠశాలలో శ్రీమతి గాంధి వెంకటలక్ష్మీదేవమ్మ అధ్యక్షతను సమావేశమై ఒక సంఘాన్ని ఏర్పాటుచేసుకున్నారు.

జిలా మహిళా సంక్షేమ సంఘ నిర్వాహకురాలు శ్రీమతి ద్రోణం రాజు లక్ష్మీబాయమ్మ ప్రసంగించారు. కుట్టుపని, అల్లిక, నవారు నేత మొదలయిన గృహపరిశ్రమలను నేర్చుకొని అభివృద్ధి చేయడానికి మహిళా సంక్షేమ సంఘాలను నెలకొల్పటం చాలా అవసరమని ఆమె అన్నారు.

శ్రీ గోపేటి బాలకృష్ణశాస్త్రి, యమ్ యస్. సి., ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జంతుశాస్త్ర అధ్యాపకుడు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ అధ్యాపక బృందంలో పనిచేయడానికి ఆమెరికా వెళ్ళారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆంధ్ర సంఘం

ఢిల్లీ, సెప్టెంబరు 6: కుమారి భానుమతి అధ్యక్షతన జరిగిన ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆంధ్ర సంఘం సమావేశంలో యీ క్రింది కార్యవర్గం ఎన్నికయినారు:

అధ్యక్షుడు- శ్రీ అద్దంకి రామారావు; కార్యదర్శి - శ్రీ రామిరెడ్డి; కోశాధికారి - కుమారి భానుమతి.

చెరుకుపల్లిలో చవక దుకాణం

చెరుకుపల్లి, సెప్టెంబరు 11: ఈ వూళ్ళోని గ్రామచావడిపెద్ద శ్రీ బచ్చు రాఘవయ్య రు. 1 కి మానికి అంటే రెండు శేర్ల బియ్యం అమ్ముతున్నారు. నేటినుంచి ఉదయం 10, గంటలవరకూ అయిదు బస్తాలబియ్యం అమ్మారు. ఈ గ్రామానికి రోజుకు 10 బస్తాలబియ్యం అవసరం.

సినిమాహాలులు పాటించాల్సిన నిబంధన

కర్నూలు, సెప్టెంబరు 11: సినిమాహాలుల యజమానులు యికనుంచి తాము ప్రదర్శించే సినిమా పేరు, సెన్సార్ సర్టిఫికెట్ నెంబరు (ఎ, లేక యు, అక్షరం) 3 18 సంవత్సరాల మధ్యవయసుగల పిలలు వచ్చేందుకు వీలుండేది లేనిదీ సినిమా ప్రదర్శన ప్రారంభ సమయం మొదలగు వివరాలు తెలియజేస్తూ ఒక నోటీసును హాలు ప్రవేశమార్గం ప్రతిచోట వుంచాలి. పెద్ద పెద్ద అక్షరాలతో యీవివరాలను ప్రముఖంగా వ్రాయించి అందరికీ చిప్పుకనబడేలా వుంచాలి

మద్రాసు సినిమా టోగ్రాఫ్ నిబంధనలకు ఆంధ్ర ప్రభుత్వం యీవిధంగా సవరణ కల్పించింది.

రెవిన్యూ మంత్రి కార్యక్రమం

కర్నూలు, సెప్టెంబర్ 11: రెవెన్యూ మంత్రి శ్రీ కె. చంద్రమౌళి 12 తేదీన గుంటూరుకు వెళ్లుతారు. 14 మంగళగిరిలో వ్యాయామ శిక్షణా కళాశాల స్థలాన్ని చూస్తారు. 15 తేదీన్నూరులో కేవిపండితి సమావేశానికి హాజరౌతారు. 18 వ తిరిగి వస్తారు.

వరకట్న నిషేధ బిల్లు పరిశీలక సంఘం

కర్నూలు, సెప్టెంబరు 12: వరకట్న నిషేధం బిల్లు పరిశీలక (శాసన సభ) సంఘం ఈ నెల 14 వ తేదీన విజయవాడ విస్తుప్రదర్శన శాల మందిరంలో సమావేశమవుతుంది.

కొలంబో, సెప్టెంబరు 12: కొలంబో జరుగనున్న బుద్ధ జయంతి ఉత్సవాలకు బర్మా ప్రధాన మంత్రి ఊ బాస్వే, నేపాల్ ప్రధాని ఊ సులు వస్తారు.

అమలాపురంలో స్టేట్ బ్యాంకు

అమలాపురం, సెప్టెంబరు 10: అమలాపురంలో స్టేట్ బ్యాంకు శాఖకు శ్రీ కె. సత్యనారాయణరాజు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు నడింపల్లి రామభద్రరాజు; బి. భూషణం; ఆర్. రామానుజులు నాయుడు; యన్. నరసింహం; కె. కృష్ణమూర్తి; కె. వెంకటరత్నం; రాజమండ్రి స్టేట్ బ్యాంకు ఏజెంటు శ్రీ సోర్స్; ఆంధ్రా బ్యాంకు ఏజెంటు శ్రీ యమ్ బాపన్న; శ్రీ జి. వెంకటేశ్వరరావు; సతి మహాలక్ష్మి; నాదమని నాయుడు మొదలైనవారు సభకు వచ్చారు. సభకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ బి. భూషణం అధ్యక్షత వహించారు. శ్రీ సోర్సు ప్రసంగించిన తర్వాత సభికులకు స్వాగతం చెబుతూ అమలాపురం స్టేట్ బ్యాంకు ఏజెంటు శ్రీ పి. యస్. సంతానకృష్ణన్ ఇట్లా అన్నారు: "కేవలం డబ్బు బట్వాడా చేసే బ్యాంకుశాఖ 2 దశాబ్దాలుగా యిక్కడ పని చేస్తూ వచ్చింది. ఇంపీరియల్ బ్యాంకును స్టేట్ బ్యాంకుగా మార్చిన తరువాత 1956 డిసెంబరు ఆఖరులో మదరాసు మండలంలో స్టేట్ బ్యాంకుకు 23 శాఖలకు ఏర్పాటుచేయమని భారత ప్రభుత్వం సలహా చెప్పింది. వాటిలో ఇది 11 వది. 1957 లో ఇటువంటివి 30 శాఖలను ఏర్పాటు చేస్తారు. వ్యాపారస్థులకు సహాయపడే వాణిజ్యం బ్యాంకుగానే కాక రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో గ్రామీణ పరిమితి సౌకర్యాలను ఎక్కువ చెయ్యడానికి కూడా స్టేట్ బ్యాంకు కృషి చేస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో గిడ్డంగులను నిర్మించి, పంటల భీమా పథ

గంటల పంచాంగం

శ్రీదుర్ముఖి సం॥ భాద్రపద శు॥ దశమి 1956 సం॥ సెప్టెంబరు 14 శుక్రవారం శు॥ ధశమి 26-21 పూ॥ సా॥ 19-30 వర్జ్యం రా॥ 4-30 ల.

శు॥ ఏకాదశి సెప్టెంబరు 15 శనివారం శు॥ ఏకాదశి రా॥ 1-58 ఉ॥ సా॥ 22 30 శేషవర్జ్యం 6-18కు వర్జ్యం రా॥2-59ల 4-46 వ.

ఆంధ్రపత్రిక

ఇంటి రేయని యెనకెంచిక
పరవశ మనుష్యయము తన మనంబున కగు భా
వారుంబు నవిసేయుటకునికి
పరాయణము పరమదర్శనమంబెల్లన్
(మహాభారతము)

శ్రీదుర్ముఖి సం॥ భాద్రపద శు॥ దశమి

శుక్రవారం

ధరలపై అదుపు

ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నందుకు ప్రభుత్వం చాలా ఆందోళన చెందుతున్నదని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి లోకసభలో వెల్లడించారు. ధరల పెరుగుదలను అరికట్టి, న్యాయమైన ధరలకు వాడుకవస్తువులను ప్రజలకు లభింపచేయడానికి ప్రభుత్వం ఇంతవరకూ తీసుకున్న చర్యలను, ఇకముందు తీసుకోదలచిన చర్యలను కూడా శ్రీ కృష్ణమాచారి వివరించారు. ద్వితీయ ప్రణాళికా విజయానికి ధరలు నిలకడగా వుండడం చాలా ముఖ్యమని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు.

ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలు పూర్తిగా ఫలించలేదు. ధరలు నిలబడి వుండలేదు. ఇటీవల ధరలు విపరీతంగా పెరిగినందువల్ల ఇప్పటి ధరలు నిలకడగావున్నా ప్రయోజనంలేదు. కనుక ధరలు కొంతవరకు తగ్గడానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవలసి వుంటుంది. దేశవ్యాప్తంగా అన్ని వాడక వస్తువులమీదా తిరిగి "కంట్రోల్సు"ను ప్రవేశపెట్టే వుద్దేశం ప్రభుత్వానికి లేదని శ్రీ కృష్ణమాచారి స్పష్టంచేశారు. ఇందుకు ఆర్థికమంత్రిని, కేంద్ర ప్రభుత్వాన్ని అభినందింపవలసి వుంటుంది. కంట్రోల్సు ధరలను అదుపులో వుంచడానికిగాని, వాడుకవస్తువులు ప్రజలకు లభింపచేయడానికిగాని ఉపయోగపడవని ఇదివరకే ఋజువు అయింది. యుద్ధకాలంలో వచ్చిన కంట్రోల్సును తొలగించమని యుద్ధం ముగిసినప్పట్నుంచీ ఆందోళన ప్రారంభమైంది. ప్రజల అవసరాలకు తగిన ఆహారధాన్యం దేశంలో పండుతున్నదని, కంట్రోల్సు వల్ల కృత్రిమకొరత ఏర్పడుతున్నదని కనుక ఆహార సమస్యా పరిష్కారానికి కంట్రోల్సును రద్దుచేయడమే మార్గమని ఆందోళన చేశారు. ఈ ఆందోళన సహేతుకమైనదేనని కంట్రోల్సు రద్దు అనంతరం సంఘటనలు నిరూపించినవి.

ఈనాడు కట్టుగుడ్డల, ఆహారధాన్యాల ధరలు పెరిగిపోవడానికి దేశంలో ప్రజావసరాలకు తగినంత సరుకు తయారుకాకపోవడమే కారణమా అన్న ప్రశ్నకు ఇంతవరకూ తృప్తికరమైన సమాధానం లభింపలేదు. ధరలు తగ్గడం, సరుకు అందరికీ లభించడం ప్రజల సహకారం మీదనే ఆధారపడివుందని ఆర్థికమంత్రి అన్నారు. ప్రజలు తమ అవసరాలను వీలైనంతవరకు తగ్గించుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలనుమించి చెల్లింపరాదని శ్రీ కృష్ణమాచారి విజ్ఞప్తిచేశారు. అంటే ప్రజలు వారికి వారే 'రేషనింగు'ను పాటించాలని, ధరల కంట్రోల్సును అమలుజరపాలని శ్రీ కృష్ణమాచారి భావం. ఇవి ప్రభుత్వపరంగా జరిగితే ఫలించవని ఆర్థికమంత్రి కొంతవరకు అంగీకరించారు. అయినా ప్రభుత్వం సరుకుల రవాణా మీదా, ధరలమీద, పంపకం మీదా కొంత అదుపువుంచి పరిస్థితులు విషమించకుండా కట్టుదిట్టం చేస్తుందని శ్రీ కృష్ణమాచారి అన్నారు. ఏ చర్యలు తీసుకున్నా పూర్వాపరాలను విచారించి ఎక్కువ ఒడుదుడుకులు రాకుండా చూడడం ముఖ్యం. ధరలను అదుపులో వుంచడానికి-పంపకం సక్రమంగా, న్యాయంగా జరిగినంతకాలం-ప్రజలు ప్రభుత్వంతో ఎప్పుడూ సహకరిస్తారు. వస్తువుల పంపిణీ పద్ధతుల్లోనే లోపాలులేకుండా ప్రభుత్వం చూడవలసి వుంటుంది. అది కేవలం రవాణాపై నిర్బంధాలు విధించడంవల్ల, పంపిణీపై నామమాత్రపు అదుపును ప్రవేశపెట్టినందువల్ల సాధ్యంకాదు.

కార్యాలయాల తరలింపు

అక్టోబరు 20 తరువాత ప్రారంభం

కర్నూలు, సెప్టెంబరు 13: కర్నూలునుంచి హైదరాబాదుకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు అక్టోబరు 20 వ తేదీ తరువాతి ప్రారంభమవుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఈ నెల 14 వ తేదీన హైదరాబాదుకు వస్తున్నారు. హైదరాబాదులో భవనాల సేకరణకు నియమించిన ప్రత్యేకాధికారి శ్రీ చల్లా సహకారంతో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపి ఇంతవరకూ జరిగిన కృషిని తెలుసుకుంటారు. అటు తిరుగాతి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు.

మరాట్వాడాకు ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు

హైదరాబాదు, సెప్టెంబరు 12: హైదరాబాదు రాష్ట్రంలో మరాఠీ భాష మాట్లాడేవారు ఎక్కువమంది ఉన్న జిల్లాలన్నింటికీ కలిపి ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం, ఎన్నికల సంఘం వచ్చేఎన్నికలవరకూ ఉంటాయి.

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి బాబాసాహెబ్ సహస్రికర్ నేడు ఈ సంగతి చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్, ప్రధాని నెహ్రూ తిరిగిరా కాంగ్రెసు నాయకులతో మాట్లాడి ఢిల్లీనుంచి బాబాసాహెబ్ నేడక్కడికి వచ్చారు. ఆయన ఇట్లా చెప్పారు: "తెలంగాణాకు ఏర్పాటు చేసే ప్రదేశ్ కాంగ్రెసు, ఎన్నికల సంఘం దోరణిలోనే మరాట్వాడా ప్రాంతి ప్రదేశ్ కాంగ్రెసు, ఎన్నికల సంఘం కూడా ఉంటాయి. మహారాష్ట్ర కాంగ్రెసు నాయకులలో కొందరితోపాటు శ్రీ ఢేబర్‌ను ఈ నెల 6 వ తేదీన నేను కూడా కలుసుకున్నాను. మరాట్వాడాకు ప్రత్యేకంగా యీ రెండు సంఘాలను ఏర్పాటు చేయడానికి ఆయన అంగీకరించారు."

"వచ్చే ఎన్నికలు పూర్తి అయ్యేవరకూ తెలంగాణా ప్రాంతానికి, మరాట్వాడాకూ ప్రత్యేకంగా ప్రదేశ్ కాంగ్రెసూ ఎన్నికల సంఘమూ ఉంటాయి గాని కన్నడభాష మాట్లాడేవారికి మాత్రం ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు ఉండదు."

"ప్రధాని నెహ్రూను సోమవారం కలుసుకుని హైదరాబాదు రాష్ట్రంలోని మరాఠీ భాషా ప్రాంతాలకు ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం వివరించుతూ విజ్ఞప్తిని సమర్పించాం. రెండవ పంచవర్షప్రణాళిక కాలంలో మరాట్వాడాకు కేటాయించిన రు 25 కోటలలో రు 150 లక్షలను ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు వెంటనే ఇవ్వాలి. ఈ వ్యవహారాన్ని సానుభూతితో ఆలోచిస్తానని ప్రధాని అన్నారు."

అవసరాలు తగిస్తే ధరలు పడిపోతవి

1వ పేజీ 8వ కాలం తరువాయి

వలసి ఉంది. దేశంలో ధరలు పెరగడం కన్నా, ఇది ముఖ్యమైన విషయం. 1955-వ సంవత్సరం జూన్‌లో ధరలు పెరగడంవల్ల, అంతకుముందు తక్కువ ధరలు ఒక స్థాయిలోకి వస్తాయని భావించారు. గత 12 నెలలుగా ధరలు పెరుగుతున్నాయి. ఇందువల్ల తగిన నిల్వలను జాగ్రత్త చేసుకొని, ఆర్థిక రంగంలోని అవాంఛనీయ పరిస్థితులను అరికట్టవలసివచ్చింది. ఈ ధరలు పెరగడానికి మరో కారణంకూడా ఉంది. దేశంలో ఆహారవస్తువుల ఉత్పత్తితగ్గింది 1953-54 లో కన్నా 1954-55 లో ఇరవై లక్షల టన్నుల ఆహారధాన్యాలు తక్కువగా ఉత్పత్తి అయ్యాయి. 1955-56 లో అంచనాలబట్టి మరో ముప్పది లక్షల టన్నుల ఆహారధాన్యాలు తరుగు ఉంటుంది. ప్రథమ ప్రణాళికలోని మొదటి మూడు సంవత్సరాలలో కన్నా, తక్కిన రెండు సంవత్సరాలలోను ఉత్పత్తి తగ్గింది. అదికాక, ఈ రెండు సంవత్సరాలలోను 890 కోటి రూపాయల వరకూ చలామణీ అధికమైంది.

"గత సంవత్సరం నుంచీ వ్యవసాయ వస్తువుల ధరలు పెరిగాయి. వీటి ఉత్పత్తి చాలా తక్కువగా అధికమైంది. అందువల్ల ధరల పెరుగుదలకు ఒక హద్దు అంటూ లేకపోయింది."

ప్రపంచంలోనే ధరలు పెరిగాయి

"ప్రపంచదేశాలన్నిటిలోనూ ధరలు పెరిగాయి. ఈ ప్రభావం కొంతవరకూ మనమీద కూడా పడింది. ధరలు ఇంకా పెరుగుతాయని భావించి, అధికంగా నిల్వలు ఉంచినందువల్ల కూడా ధరలు పెరగడానికి కారణమైంది. ప్రస్తుతం అధిక ద్రవ్య చలామణి ప్రమాదం వచ్చే పరిస్థితులేమీ లేకపోయినా, గిరాకీకి పరిపోయే వస్తువులను పంచడం, ఆర్థికరంగంలో అధిక ఖర్చులు మొదలైన ముఖ్య విషయాలను పరిశీలించవలసి ఉంది."

విదేశ ద్రవ్యనిల్వలూ తగ్గిపోయాయి

"ఈ విషయాలను భారత విదేశ ద్రవ్య నిల్వల పరిస్థితితో కూడా పోల్చి చూసుకోవాలి. భారత విదేశ ద్రవ్య నిల్వలు అమితంగా తగిలిపోయాయి. భారతి రిజర్వు బ్యాంకుకు 748 కోట్ల రూపాయల విదేశ ద్రవ్యం ఉండేది. ఇది ఈ సంవత్సరం మార్చి నెలాఖరుకు 684 కోట్ల రూపాయిలైంది. గత ఆగస్టు 21 నాటికి ఇక మనకు 114 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఇంతి ఖర్చు అయిందంటే, కారణం లేకపోలేదు. ద్వితీయ ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన బోలెడు వస్తువులను దిగుమతి చేసికొన్నాం. ప్రభుత్వం విదేశ ద్రవ్యనిల్వలు అధికం ఖర్చుపెట్టాయి."

అప్పుడే ధరలు తగ్గుముఖం పట్టాయి

"దేశంలో ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం ఇదివరకే కొన్ని చర్యలను తీసుకొంది. ఆహారధాన్యాల ఎగుమతిని నిషేధించారు. ప్రభుత్వ నిల్వలనుంచి ధాన్యాలను అమితంగా విడుదల చేస్తున్నారు. చౌకధరల దుకాణాలను ఎన్నింటినో ప్రారంభించారు. ధాన్యం, బియ్యాలకు సంబంధించి రిజర్వుబ్యాంకు అడ్వాన్సు మొత్తాలను చెల్లించరాదని నిర్ణయించింది. అమెరికా, చైనా, బర్మాదేశాలతో ఆహారధాన్యాల దిగుమతికి చేసికొన్న ఒడంబడికలవల్ల, కొద్దికాలంలోనే పరిస్థితి అదుపులోనికివస్తుంది. అప్పుడే కొన్ని ప్రదేశాలలో ధరలు తగుముఖంపట్టాయి. క్రొత్తపంట వచ్చేవాటికి, ఇంకా తగ్గుతాయి."

ప్రభుత్వానికి బెంగలేదు

"ఐతే ఈ ధరల పెరుగుదల, అధిక మొత్తాల చెల్లింపులనుగురించి ప్రభుత్వం ఏమీ బెంగపెట్టుకోవడం లేదు. ప్రణాళిక అవరణలో ఇలాంటి పరిస్థితి ఎలాగు వచ్చేది. వీటిని సాధ్యమైనంతవరకు రూపుమాపాలి. రూపుమాపలేకపోతే, సాధ్యమైనంతవరకు అదుపులో పెట్టాలి ఈస్థితిని ఒక్కమాటగా తారుమారు చేయలేము. ప్రణాళికను అమలు చేయడంద్వారా సుస్థిరపరిస్థితిని తీసుకొనిరావాలి. పెట్టుబడులను తగ్గించి, గిరాకీకి, సప్లయికీ సమన్వయం కుదర్చవచ్చు. కాని ప్రణాళిక నిర్వహణకు ఇది విరుద్ధం. దేశంలో వస్తు ఉత్పత్తి సాధనాల పనిన్నిటినీ వినియోగించి, వస్తువుల గిరాకీని అదుకోవాలేకాని, వాటి ఉత్పత్తి తగ్గించకూడదు. ప్రస్తుత పరిస్థితిలో అప్పలిచ్చేపద్ధతిని పూర్తిగా మానుకోవలసిన పనిలేదు. ధరలపై ఊహాగానాలు చేసి, పెట్టేపెట్టుబడులను అదుపులోఉంచితీరాలి. ఇందువల్ల వ్యాపార రంగానికి ఎలాంటి విఘాతం కలగదు."

"ప్రజల తక్షణ అవసరాలు తీర్చడానికి ప్రజలపై ప్రత్యక్షపన్నులద్వారా వచ్చే మొత్తాన్ని వినియోగించాలి. అధికలాభాలు వస్తున్నప్పుడు అన్యాయం, ఎక్సెస్‌జు సుంకాలను విధించడం మంచిది. నిల్వలు తక్కువగా ఉండి, ఉత్పత్తిని శీఘ్రంగా పెంచలేకపోతే, ఆ వస్తువులకు ఎక్కువధరలు చెల్లించడం తప్పదు. ఇలాంటి పరిస్థితిలో వేసేఎక్సైజు, అన్యాయంపన్నులవల్ల, వర్తకుల లాభాలలో కొంతివరకైనా ప్రభుత్వ పరం ఔతుంది. పైగా, ఇలాంటి పన్నుయంలో, ప్రత్యక్షపన్నులను గురించి కొంచెం ఆలోచించవలసివస్తుంది."

"ప్రభుత్వం తీసికొనే ఆర్థికచర్యలవల్ల అనుకున్న ఫలితం కలగకపోవచ్చు. ధరలు తిగ్గాలంటే దిగుమతులను భారీగా తగ్గించడం, ఎగుమతులను నిషేధించడం సాధ్యంకాకపోవచ్చు. ఇక అవసర వస్తువుల ధరలను నిర్ణయించవలసి ఉంటుంది. వస్తువుల ధరలలో స్థిరత్వం ఉండాలనీ, చిల్లర ధరలలో ఒక సమన్వయం ఉండాలనీ ప్రభుత్వం ముఖ్యంగా భావిస్తోంది."

"ఈ ధరల పెరుగుదల ప్రణాళికలో సూచించిన అధిక ఆదాయాల ఆవశ్యకత తెలుపుతోంది. ఆదాయాలు పెంచాలనీ, వాటితోపాటు అవసరాలను పెంచాలనీ ప్రణాళిక ఉద్దేశిస్తోంది. ఈరెండూ సరివేరాలంటే, ఉత్పత్తి అధికంకావాలి. ఉత్పత్తి తగ్గినట్లయితే, అధికాదాయాలవల్ల ఆహారం, బట్టలు మొదలైన అవసరవస్తువు గిరాకీ పెరుగుతుంది. ఈ వస్తువుల ధరలు పరవంగా ఉండేటట్లు చూడాలి. ఈ ధరలనూ, విదేశ ద్రవ్యాలను దృష్టిలో పెటుకొని, ఆహారోత్పత్తిని హెచ్చించాలి. దేశంలో గిరాకీ, ఎగుమతుల అవసరాలవల వస్త్రాల ఉత్పత్తిని కూడా హెచ్చించాలి. ఇందులో రెండవ విషయం చాలాముఖ్యం. ఈ వస్తువులను స్వాధ్యమైనంతవరకూ ఉత్పత్తిచేయడానికి అవసరమైన చర్యలను ద్వితీయ ప్రణాళికలో తీసికొన్నారు. ఇంకో విషయం కూడా జ్ఞప్తికుంచుకోవాలి. ఉత్పత్తి సాధనాల సన్నిటినీ ఉపయోగించి, నుంచిఫలితాలను సాధించాలని ద్వితీయ ప్రణాళికలో ఉద్దేశించారు. నుంచి ఫలితాలు కలగాలంటే ఉత్పత్తిని హద్దులో పెట్టడం అవసరం."

"విశేషాల ద్రవ్యాలను కూడబెట్టుకోవడానికి ప్రణాళికా కాలంలో ప్రాముఖ్యం ఈయాలి. ఈ విషయాన్ని ప్రణాళికాసంఘం పరిశీలిస్తోంది ప్రభుత్వానికీ, వ్యాపారులకూ కావలసిన విదేశద్రవ్యాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంది. ఏమైనా ప్రణాళికను పూర్తిగా ఆదరణలో పెట్టవలసిఉంది."

పశ్చిమ పథకం: నెహ్రూ వివరణ

(4 వ పేజీరీకాలం తరువాయి)

నిమిత్తం లేకుండా ఈ పాశ్చాత్య రాజ్యాలు తమ ఈ ప్రతిపాదనలను పాలించదలచుకుంటున్నాయి. ఇందువల్ల ఇది ఒక మీదట శుద్ధడానికి తలపెట్టిన నిర్ణయమే గాని, మరేమీ లేదు. ఈ పద్ధతి ఇట్లా నిడ్డం అయినందుకు భారతదేశం నిజంగా విచారిస్తున్నది. ఇది సమంజసమైన పద్ధతి కాదు. ఇందువల్ల ఏ సమస్యగాని శాంతియుతంగా పరిష్కారం కాకుండా పోతుంది. అట్టి పరిష్కారాలను ఇది దుస్సాధ్యం చేస్తుంది. నూయజ్ కాలువను వాడుకుంటున్న వారికి శాంతియుతమైన, సర్వతోభద్రమైనఉపయోగం ఇందువల్ల కలుగుతుందా అంటే కల్గదు. ఏది కావాలో, దేన్ని సాధించాలో అది ఈ ప్రతిపాదనల వల్ల సిద్ధం కావడంలేదు. మెంబిస్ సంఘం కెయిరోకు పోయి దేశ్యాన్ని నెరపింది. నూయజ్ కాలువమీద అంతర్జాతీయ ఆధిపత్యాన్ని, పరిపాలనను అంగీకరించవలసిందని కోరింది.

మా ఈజిప్షియన్ కార్పొరేషన్‌ను లోనికి వేసి మా అంతర్జాతీయ కార్పొరేషన్‌ను అంగీకరించవలసిందని కోరింది. ఈజిప్టు ఆ ప్రతిపాదనలను అంగీకరించలేదు. వాటిని అంగీకరించడం తమ ప్రభుత్వానికి తగిన పనికాదని, 1888 ఏర్పాట్లకు వీటికి ఏమీ సంబంధంలేదని, కాల్వను వాడుకుంటున్న వారికి కావలసిన రక్షణలుగూడా ఈ ప్రతిపాదనలలో లేవని తిరస్కరించింది. కాలవను వాడుకునే వాళ్ళకు కావలసిన రక్షణలను ఒక్క ఈజిప్టుకు తప్ప మరెవ్వరికిగాని ఇవ్వడం సాధ్యంకాదనిగూడా చెబితం చేసింది.

ఈజిప్టు ఇచ్చిన ఈ ప్రత్యుత్తరంలో సంతానాలకు వీలయినమార్గం ఇమిడివుంది. భారత ప్రభుత్వం అటువంటి సమాలోచనలు కార్యకారి అయ్యేవి అనిగూడానని అభిప్రాయపడుతున్నది. అలాటి సమాలోచనలవల్ల ఈజిప్టు ప్రభుశక్తికి లోపంలేని విధంగాను, ఈజిప్టు జాతి హక్కులకు భంగం కాకుండా, తిక్కిన అన్నిదేశాల అవసరాలకు అనువుగాను వుండే ఏర్పాటు కుదరడానికి అవకాశంవుంది. ఎంతో చెప్పినా నూయజ్ కాలువ ఈజిప్టులో ఒక భాగం. ఒక అవయవం. అది అట్లాకాదని ఎవరూ అనడంలేదు.

ఈ అన్ని విషయాలను అమెరికా, బ్రిటన్‌లు జాగ్రత్తగా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆలోచించి పరిష్కారానికి దారితీసే సమాలోచనలకు దిగవలసింది గా కోరుతున్నాను ఇప్పటికి ఇంతగోల జరిగి, ఇంతఉద్రేకం పెరిగినా, శాంతిమార్గాన్ని వీరు విడవాడరనే ఆశిస్తున్నాను. ఇందులో ఒకళ్ళని ఒకట్లు తృప్తిపరచడం అనేది లేదు. ఏమి జరగవలసివున్నదో, దాన్ని శాంతియుతంగా అందరి మర్యాదలు నిలిచేవిధంగా సాధించుకోవచ్చునే మేము భావిస్తున్నాము.

ఇప్పుడు మేము చేసిన ఈ విజ్ఞప్తి వృథాకాదనే భావిస్తున్నాము. ఈతిగాదా ప్రారంభం అయిన దగ్గరనుంచి ఇందులో అందర్ని పంయమనం చూపవలసిందని, రాయబారాలు మంచివని, శాంతియుత పరిష్కారం తరుచుని చెబుతూనే వుంది: తనకు వున్న శాస్త్రప్రాచుర్యాన్ని అంగుళోపం చివియోగిస్తూనే వుంది. ఆయుధాలతోను లేక ఆయుధాలు ఉపయోగిస్తామనే బెదిరింపులతోను ఒక పరిష్కారాన్ని బలవంతంగా సాధిద్దామనుకోవడం జాతుల యొక్క, స్వతంత్రతా హక్కుల యొక్క హక్కులను గణించక పోవడమే అవుతుంది. అంతిర్జాతీయ ఒప్పందాలను భగ్నం చేయ్యడము, బాధ్యతలను తిరస్కరించడము ఎంతతప్పో, ఇదీ అంతే తప్పు.

ఇప్పుడు నూయజ్ కాల్వలో పని చేస్తూవున్న కార్మికులను ఉపసంహరించాలన్న ఆలోచనలు కూడా సాగుతున్నట్లు పత్రికలలో చూస్తూవుంటేవిచారం కలుగుతోంది. ఇది కాల్వయొక్క ఉపయోగాన్ని కాపాడటం కోసం వీలు అయిన పనికాదు. కాలవవాడకం దార్లకు, వారి క్షేమానికి అయినటి పని అంతకన్నా కాదు

ఈ సమస్యను పద్ధతిగా పరిష్కరించే ఏ ప్రయత్నానికిగాను మన అడ్డం ఏమీ లేదు కాని ఇప్పుడు బ్రిటను, అమెరికా, ఫ్రాన్సులు ఆలోచిస్తున్న పద్ధతులవల్ల శాంతియుత పరిష్కారం కష్టమై పోవడమే గాక, సంఘర్షణకర్తే ప్రమాదానికి గూడా దారితీసేదిగా వున్నాయి. ఈవిషయాన్ని మనం నొక్కి చెప్పక తప్పదు.

సర్ ఆంతోనీ ఈడెన్ ప్రసంగం చదివినప్పుడు వాకు ఆశ్చర్యము, దుఃఖము రెండూ కల్గాయి. ఆయనచేసిన ప్రతిపాదనలు సమాలోచనలకు దారి పూర్తిగా మూతపడిపోతోంది. వారు తలపెడుతున్నపని ప్రమాదభూయిష్టంగాను, అపర్యాప్త విపర్యవకారిగాను వుంది. అటువంటి పనినుండి విముఖులు కావడానికి ఇంకా సమయం మించిపోలేదు. శాంతిదృష్టిని వహించి ఆలోచించడానికి ఇంకా అవకాశంవుంది అన్నిదేశాలకు క్షేమకరంగా పుంజేటటువంటివీ, అన్ని దేశాలకు నూయజ్ కాలువ ఉపయోగపడేటట్లు ఉంజేటటువంటివీ, మధ్యప్రాచ్యంలోను, అఖిల ఆసియాలోను శాంతి సౌహార్దాలను పెంపొందించేటటువంటివీ పరిష్కారమార్గాన్ని అనుసరించడానికి ఇంకా వ్యవధివుంది. ఆ వ్యవధిని ఈ పశ్చిమరాజులు సద్వినియోగం చేసుకోగలరనే ఆశిస్తున్నాను.

ఈ నూయజ్ కాలువ దగ్గిగా పని చేయడం అన్నదిమనకు ఎంతో ముఖ్యమైన విషయం అని నేను ఆదివరకే ఒకసారి చెప్పివున్నాను. అయితే ఇది శాంతియుతమైన పద్ధతులద్వారాను, సమాలోచనల ద్వారాను, ఈజిప్టు హక్కులను గుర్తించడంద్వారాను సాధ్యమవుతుందని, అప్పుడే ఈ కాలవ వాడకందార్ల హక్కులు సురక్షితాలు అవుతాయని చెబుతున్నాను.

శ్రీ కామత్ ప్రశ్న

ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగం ముగియగానే శ్రీ కామత్ లేచి "పరిస్థితి విషమిస్తే ప్రభుత్వం పార్లమెంటును సమావేశపరుస్తుందా?" అని అడిగారు. శ్రీ నెహ్రూ ఇల్లా సమాధానం ఇచ్చారు: "రాజ్యాంగసంప్రకారం ఎప్పుడుపడితే అప్పుడు పార్లమెంటును ఒక్క క్షణంలో సమావేశపరచవచ్చు. అవసరంవస్తే, సభాపతికి అటువంటి సలహా ఇస్తాము.

శ్రీ కామత్: ఈజిప్టు సమావేశపరుస్తున్న అంతర్జాతీయ సభకు భారతదేశం వెళ్ళేమాట నిజమేనా?

శ్రీ నెహ్రూ: మాకు తెలిసినంతవరకు ఈజిప్టు అట్టి సమావేశాన్ని ఇంకా పిల్వలేదు. అట్లా చేస్తామని ఒక భావాన్ని వెల్లడించారు. అంతేగాని ఇంకా సమావేశం ప్రారంభించకోలేదు.

శ్రీ హరీన్ చట్టో - పరిస్థితి ఇట్లు తీవ్రతరం అవుతున్నది కనుక, ఈసారి జరిగే సభకు ప్రధానిస్వయంగా వెడతారా? ప్రపంచశాంతిని రక్షించడానికి మీరు స్వయంగా వెళ్లడం మంచిదని భావం. అదీ కాక ఈ పరిస్థితిని గూర్చి సర్వ విషయాలు అందరికీ ఎప్పటికీ అప్పుడు తెలుస్తూవుండాలి. పార్లమెంటులోని అన్ని పార్టీల నాయకులతో ను ఒక సంఘాన్ని ఏర్పాటుచేసి, వారితో మాట్లాడుతూవుండటం బాగుంటుందనే నా నూదనమను మన్నించగలరనే అనుకుంటున్నాను.

శ్రీ నెహ్రూ: గౌరవసభ్యుని మొదటిప్రశ్నకు జవాబు ప్రస్తుతం అటువంటి సమావేశం జరిగేచిహ్నాలు ఎక్కడా కన్పించడంలేదు. పైగా అట్లా సభలకు ప్రధానమంత్రులు యాపిల్బీ యత్నించారు. ఈ నివేదిక పొత్తిగా అసంగతం. అమెరికా అంతరంగికశాఖలో ప్రముఖస్థానాన్ని అలంకరించిన డాక్టర్ యాపిల్బీ బ్రిటిష్ పద్ధతిలో నిర్మాణం అయిన భారతి పరిపాలనా విధానాన్ని ఎవిధంగా హర్షిస్తారు?

శ్రీ భూపేశ్ గుప్తా (కమ్యూ): భారతియ ప్రజ్ఞా, ప్రాధిపాలను యీ నివేదిక నుంచి గలపుతుంది. ఇది "అవమానకరం"

శ్రీ విజయసింగ్ (కాంగ్రెస్-రాజస్థాన్): అధికారాలను ఎక్కువగా దత్తం చేయాలన్న డాక్టర్ యాపిల్బీ సూచనతో ఏకీభవిస్తాను.

శ్రీ జె. ఎస్. బిష్ట్ (కాం-ఉత్తర ప్రదేశ్): డాక్టర్ యాపిల్బీ "స్నేహపూర్వకంగా" యిచ్చినసలహాను సభ స్వీకరించాలి. బడ్జెట్ విధానం లోపభూయిష్టంగా ఉన్నదనటంలో అయన యదార్థం చెప్పారు.

వర్షకు సమాధానం చెప్తూ శ్రీ నెహ్రూ ఇలా ప్రసంగించారు: "పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పార్లమెంటరీ విధానాన్ని మనం సమన్వయ పరచాలి."

"ప్రపంచ పరిస్థితులలో సంధివిస్తున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఈ నివేదికను పరిశీలించవలసి ఉన్నది. సాంఘిక, ఆర్థిక సమన్వయపట్ల ప్రభుత్వాలు, పార్లమెంటు గూడా యిప్పుడు అత్యంత శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్నాయి. సెనకటి పరిపాలనా వ్యవస్థకు భిన్నంగా, యిది పారిశ్రామిక విధానాలతోపాటు, పంచవర్ష ప్రణాళిక ఆచరణకుగూడా ముందంజ వేస్తున్నాయి. ఈవిధానం సక్రమమైనదనని డాక్టర్ యాపిల్బీ చెప్పారు. అయితే యిప్పుడు ప్రభుత్వి ఆశయాలే తారుమారయ్యాయి.

"భారతి పరిపాలనా వ్యవస్థ, ప్రపంచంలోని అత్యుత్తమ విధానాలలో చేర్చదగ్గదని డాక్టర్ యాపిల్బీ అభిప్రాయ పడ్డారు. అయితే దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి గమనాన్ని ఏ విధంగా పెంచవలసి ఉన్నదీ ఆయన సూచించారు. ఈ విషయమై ఇంకొకొందరు కొన్ని సూచనలు చేశారుగూడా, ఏ జాతి, కేంద్రంలోను రాష్ట్రాల పరిపాలనా విధానాలలోను వల్లమాలిన మార్పులు జరిగాయి.

"ఈ మార్పులు మన దేశంలో మాత్రమే బయలుదేరుతున్నాయని భావించకూడదు. ప్రపంచగమనం రోజురోజు మారిపోతున్నది. మనకు కొన్ని ప్రత్యేక సమస్యలు ఉన్నాయి ఉదాహరణకు బ్రిటన్‌ను తీసుకోండి ఇంగ్లండ్ పురాతన పరిపాలనాపద్ధతి ఏ విధంగా అభివృద్ధి నిరోధకంగా తయారై, వెనకబడిపోయిందీ నిన్నటే ఒక పత్రికలో చూచాను. మనం విప్లవవీరులనుగానీ, అతివాదుల మనిగానీ మనయిష్టం వచ్చినట్లు పిలుచుకోవచ్చును. కాని యదార్థానికి మనం నాలా తీవ్రంగా ఆలోచిస్తాం. అంటే, ప్రపంచాన్ని యథాతథంగా పరిగ్రహిస్తామన్నమాట. ప్రపంచాన్ని మరమ్మతు చేయాలనుకోవడం సాంఘికస్వాస్థ్యానికి మంచిదే సందేహం లేదు. అయితే శాస్త్రీయ, సాంకేతిక పరిశోధనలమూలంగా పారిశ్రామిక వ్యవస్థ పూర్తిగా తలక్రిందులు అవుతున్నదనీ తుదకు ప్రజాజీవిత విధానంగూడా అస్తవ్యస్తంగా తయారవుతున్నదనీ మనం గుర్తించటంలేదు.

"ఇతరత్రా రెండువందలసంవత్సరాలలో జరిగిన పారిశ్రామికాభివృద్ధిని భారతదేశం అనూహ్యంగా యిప్పుడు అందుకోవలసివచ్చింది. అయితే యితర దేశాల్లో కొప్ప కొప్ప పరిణామాలు క్రమంలో సంభవిస్తున్నాయి. అణుశక్తి మూలంగా పారిశ్రామిక దేశాల్లో సాంఘికవ్యవస్థ తారుమారైపోయింది. కాబట్టి యిలాంటి ప్రహ్మాండమైన మార్పులకు అనుగుణంగా పరిపాలనావ్యవస్థగూడా సమన్వయం కావలసిన అవశ్యకత స్పష్టంఅవుతుంది. ఇంగ్లండులో 19 వ శతాబ్దపు వ్యవస్థ 20 వ శతాబ్దానికి కొరగాకుండా పోయింది. భారతదేశం ఆదినుంచి మొదటెట్టుకోవాలి ఏ అహమ్మదాబాదులోనో లేక ఏ కాన్పూరులోనో ఉన్న కొన్నివందల గుడ్డలమిల్లుల వల్ల ఏవిధమైన ప్రయోజనంలేదు. ముఖ్యంగా దేశానికి అవసరమైంది ఉక్కు ఫ్యాక్టరీలుగాని గుడ్డల మిల్లులు కాదు.

"తరవాత సాంకేతిక శాస్త్రజ్ఞుల సమస్య ఉత్పన్నం అవుతుంది. వీరికి శిక్షణ యివ్వటానికి బోలెడంత కాలయాపన జరుగుతుంది. సోవియట్ యూనియన్‌లో విజ్ఞానశాస్త్రాలను బోధించేందుకు 250 వేలమంది ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. విద్యావిధానం సాంకేతిక శాస్త్రాలవైపు ఏ విధంగా మొగ్గిందీ మనం ముఖ్యంగా గమనించాలిగాని, అక్కడి ఉపాధ్యాయులసంఖ్య గాదు. మన పరిపాలనా విధానం యీ అవసరానికిగూడా తగి ఉండాలి. ఇక్కడి వ్యవస్థ ప్రపంచంలోని కొన్ని యితర విధానాలతో దీటుగా ఉండవచ్చును. అయితే ఉత్తరోత్తరా గూడా ఈ విధానమే ఉత్తమంగా అమరిపోగలదని భావించరాదు. కాబట్టే నేను, అభివృద్ధులూ, సుశిక్షితులు అయిన వ్యక్తులను మన దేశానికి ఆహ్వానించి ఇక్కడి పాలాలోప

సూయజ్ సమస్య

(1వ పేజీ 2వ కాలం తరువాయి)

శ్చిమరాజ్యాలు మన అంతరం అధికం అయిపోతుంది. పైగా ఈ కాల్వను ఉపయోగించుకున్న అన్ని రాజ్యాలు ఈ అ... ఫ్రెంచి సభ్యత్వాన్ని అంగీకరించి ప్రతి ఆరేళ్లకు పడదని పశ్చిమ వర్గాలు అంటున్నాయి. ఇతర దేశాలు పశ్చిమ దేశాలు, అటు మాత్రం ఇందుకు ఆమోదం... తిక్కిన ఏ ఇతర రాజ్యాలు... తే ఏర్పాటును వ్యతిరేకించవు అంటున్నారు.

ఈజిప్టు హక్కులకు ప్రజ్ఞుశకికి భంగం

కైరో, సెప్టెం 12: ఈ అంగ్లో... ఫ్రెంచి పథకంవల్ల ఈ సూయజ్ కాల్వ మీద వాడుకుంటున్న కొన్ని దేశాలు ఈజిప్టు హక్కులను, ప్రభుత్వానికి భంగించాలని, గుర్రాక్రమణకు పడిగట్టాలని, సూయజ్ కాల్వ సరిగా పనిచేయకుండా చూడాలని ఆలోచన చేస్తున్నట్లు వ్యక్తం అవుతున్నదని ఈజిప్టు సమాచారశాఖ డైరెక్టర్ జనరల్ కల్నల్ అబ్దుల్ ఖాదర్ హాతీం విశదం చేశారు. ఈ పథకాన్ని ఆమోదిస్తే సూయజ్ కాల్వలో నౌకాయానానికి ఆటంకం కలుగుతుంది. ఈజిప్టు 1888 జిస్పందం ప్రకారం అన్ని దేశాలకూ సూయజ్ కాల్వలో పడవలను నడుపు కొనే స్వాతంత్ర్యాన్ని రక్షిస్తానని మాట ఇస్తూనే వుంది. ఆపని ఈజిప్టు చేస్తుంది. కాని కాల్వమీద తన అధికారాన్ని ఎన్నడూ వదులుకోదు. ఆ కాల్వ మా దేశంలో ఒక భాగం" అని ఆయన అన్నారు.

గేమోలేబిఐమికలు

పారిస్, సెప్టెం 12: తాము, బ్రిటిష్ వారు కలిసి చేసిన ఈ ప్రతిపాదనలను ఈజిప్టు ఆమోదించకపోతే తన చర్యలను తాము విడివిడిగా అవలంబించవలసి పరిస్థితి ఏర్పడగలదంటూ ఫ్రెంచి ప్రధాని గేమోలే నేడు పత్రికా విలేకరులతో మాటలాడుతూ అన్నారు.

అంతకు ముందు ఈయన రేడియో-టెలివిజన్ ద్వారా అంగ్లో-ఫ్రెంచి ప్రతిపాదనలను ప్రకటించారు.

"సూయజ్ కాల్వ అంతర్జాతీయ జలమార్గం. దాన్ని వాడుకు నేందుకు మాకున్న హక్కులను తగలాయించుకు నేందుకు తగు పనిచేయవలసి వస్తుంది. మా చర్యలు సమితిద్వారా కావచ్చు, లేదా ఇతరమైన చర్యలు కావచ్చు. వీటిలో బహిష్కరించటం పద్ధతులు లేవు. అటువంటి ఆలోచనలే లేవు. లండన్ సభలో చేసిన తీర్మానాల తీర్మానాన్ని అమలులో పెడతాము. అంటే ఈ 18 రాజ్యాలు ప్రాతిపదికగా సమాలోచనలు జరపడానికి ఈ జిప్టు ఇంకా ఇష్టపడుతుంటే ఇదమ్మాము. ఈ జిప్టు ఇప్పటికే పరిపరి, కాదా ఏమి... జరుగుతుంది" అన్నారు.

కాల్వను ఉపయోగించే రాజ్యాల ప్రతినిధులు సమావేశం అవ్వటం ప్రారంభిస్తుందని ఫ్రెంచి ప్రధాని అన్నారు. 1888 జిస్పాటు ప్రకారం ఈ వాడకందార్లు కాల్వను రక్షించే బాధ్యతి అంతా ఈ వ్యవస్థదే. ఈ వ్యవస్థవారే నావికులను నియమిస్తారు. డబ్బు వసూలు చేస్తారు. ఈ జిప్టు న్యాయంగా ఇవ్వవలసిన భాగాన్ని ఇస్తారు అని ఈయన అన్నారు.

ఈడెన్ గంటసేపు ప్రసంగం

లండన్, సెప్టెంబరు 12: కామన్సు సభి ఆవరణ పనా వేళలో ఈడెన్ ఈ కాలి (10పాదవలను ప్రకటించడమే గాక, ఈజిప్టు గనుక వీటిని ఆమోదించక పోతేఏమో చేస్తామంటూ గూడా హెచ్చరికలు చేశారు. ఈయన ఈ తన ప్రసంగాన్ని ఒక గంటసేపు పొగిచారు. విధి సభ్యులతో కిటకిటలాడి పోయింది. పార్లిల్ తన స్థానంలో కూర్చుండి ఈడెన్ ఉపన్యాసాన్ని శ్రద్ధగా విన్నారు. "ప్రస్తుతం చేస్తున్న ఈ ఏర్పాటు తాత్కాలికమైనదే అయినా, తర్వాతి దీన్ని శాశ్వతం చేస్తాము. ఇది అంతా జరుగుతూ వుండగా ప్రస్తుతం కొనసాగుతూ వున్న సైనిక సందడులను వాటిని మానుకోవాలంటూ వుండేదు. బ్రిటన్ శాంతియుతంగా ఈ వ్యవహారాన్ని పరిష్కరించుకోడానికే ప్రయత్నం చేస్తుంది కాని నాసర్ను తృప్తి పరచడానికి క్షణం వూనుకోదు. సభ్యులు జాగ్రత్తగా పరిశీలిస్తే రెండో ప్రపంచ యుద్ధానికి ముందువున్న పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి సన్నిహిత సంబంధం కన్పిస్తుంది. ఇప్పుడు గూడా అప్పుడు లాగా ఒక దుష్టశక్తి బయలుదేరింది. దీన్ని ఇప్పుడే నిభాయించక పోతే, పరిస్థితులు విషమించి పోతాయి ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి చేసే ప్రతి ప్రయత్నాన్ని ఈజిప్టు తిరస్కరిస్తే ఘోరమైన పరిస్థితి ఏర్పడిపోతుంది. పరిస్థితి కొన్ని చూపించాలి. దురాక్రమణను ప్రతిఘటించాలి. అంతర్జాతీయ భద్రతతోను, అందువల్ల న్యాయం కాకపోతే ఇతర రాజ్యాల చేతిని దీన్ని అరికట్టి, అది పెద్దది కాకుండా చూడాలి" అన్నారు.

ఏమిటి ఈ బ.కాయింపు!

పర్ ఈడెన్ ఈ వాదాన్ని కాల్పనిక పక్షం నాయకుడు హ్యూగేయిట్ స్కెల్ పూర్తిగా పూర్వపక్షం చేశారు. శ్రీ గేయిట్ స్కెల్ ప్రసంగంలో ముఖ్యాంశాలు ఈ విధంగా వున్నాయి. ప్రధాని మంత్రి కృషి అంతా ఈజిప్టు, బ్రిటన్ల మధ్య అభిప్రాయ భేదాలను తగ్గించడానికి బదులు హెచ్చిస్తున్నది ప్రధాని మంత్రి ధోరణి చూస్తూవుంటే ఈజిప్టుతో యుద్ధానికి దిగాలన్న కండూతితో కొట్టుకుంటున్నట్లు కన్పిస్తున్నది. యీ కండూతి నిజమైన కండూతా? లేక పట్టి బుకాయింపా? అధ్యక్షుడు నాసర్ స్వయంగా గురాక్రమణకు దిగకుండా మనం యుద్ధానికి దిగితే, బ్రిటన్ పరువు ప్రతిష్ఠలు మంటలో కలిసిపోతాయి. మనం సమితి ధర్మప్రణాళికను పూర్తిగా మరిచిపోయామా అనిపిస్తున్నది. పైగా న్యాయం అంతా మనదే అన్నట్లు మాట్లాడుతున్నాం. న్యాయాన్ని మన చేతుల్లోకి తీసుకుని, అంతర్జాతీయమైన అరాచకాన్ని సృష్టిస్తున్నాము. మనం ఈజిప్టుమీద యుద్ధాన్ని ప్రకటిస్తే అరబ్ రాజ్యాలన్నీ ఈజిప్టును బలపరుస్తాయి భారతదేశం కామన్ వెల్త్‌లోంచి వెళ్లిపోతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఆయుధబలాన్ని ఎన్నడూ ఉపయోగించకూడదు. ఆత్మరక్షణకోసమే ఆయుధబలం గాని, మరో అందుకు కాదు. సూయజ్ కాల్వలో పనిచేస్తూవున్న నావికులను ఉపసంహరించడం కన్నా తప్పు ఇంకోటి లేదు. బ్రిటిష్ ప్రభుత్వం సమితి ధర్మప్రణాళికప్రకారం నడుచుకుంటానని, ఆయుధబలాన్ని ప్రయోగించదని ప్రకటించాలి. 18 రాజ్యాల ప్రతిపాదనలకన్నా, సలహాసంఘం ఏర్పాటు ప్రతిపాదనలు బాగున్నాయి. వాటి ప్రాతిపదికను సమాలోచనలు సాగాలి.

ధర్మపణాళిక ఉన్నట్లేనా!

లిబరల్ పార్టీనాయకుడు క్లిమెంట్ డేవిస్ మాట్లాడుతూ ఈలా అన్నారు: ప్రధాన మంత్రి ఈడెన్ మాటలు వింటూవుంటే అసలు సమితి అని, సమితి ధర్మప్రణాళిక అని ఒకటి ఉన్నదా అన్న అనుమానం కల్గుతున్నది అసలు ఆ సమితి ప్రణాళికను అంటూ మనం రచించుకున్నామా అనిపిస్తున్నది. మెండేస్ దౌత్యం విఫలం కాగానే ఇంకో లండన్ సభను జరిపి వుండవలసింది. మనం ఆ పని చెయ్యలేదు సరికదా, పైగా ఈ బెదిరింపులకు దిగుతున్నాం. ఎన్నో విధాలు గా యోచిస్తే ఈ వ్యవహారాలన్నీ సమితి ముందు వుండడం మంచిదని తోస్తోంది."

సూయజ్‌కు భారత నావికులు

బొంబాయి, సెప్టెంబర్ 12: ఈజిప్టు ఆహ్వానాన్ని పురస్కరించుకుని, దేశంలో వివిధ నౌకాశ్రయాలలో పనిచేస్తున్న భారత నావికులు, జాతీయ సూయజ్ సంస్థలో ఉద్యోగనిర్వహణకు ముందుకు వస్తున్నారని ఇక్కడి ఈజిప్టు ప్రతినిధి కార్యాలయానికి సన్నిహిత వర్గాలు తెలియజేశాయి.

భారత నావికులకు ఈజిప్టులో ఘనమైన స్వాగతం లభిస్తుందనీ, వారి ఉద్యోగ రక్షణకు ఈజిప్టు అధికారులు కొనియాడ్డవలసి యీ వర్గాలవారు చెప్పారు.

భారత దేశాన్ని సూయజ్ నావికుల జాబితాలో చేర్చక పోయినప్పటికీ, దేశంలో తగినంత మంది అనుభజ్ఞులైన నావికులు లభించని కారణంగా, చాలా మందిని పంపటానికి ప్రభుత్వం అంగీకరించేదీ లేనిదీ గమనించవలసి ఉన్నదని నావిక వర్గాలు భావిస్తున్నారు.

సైనిక ప్రయోగానికి ఇదొకసాకు

లండన్, సెప్టెంబరు, 12: సూయజ్ కాలువ కంపెనీ ఆక్షేపంపై వ్యాఖ్యానిస్తూ, ఈజిప్టు అధ్యక్షుని రాజకీయ సలహాదారు శ్రీ అలీ సబ్రీ బ్రిటన్ ఫ్రాన్సులు సైనికబలం ప్రయోగించడానికి సాకు చూపుకోడం కోసం ఇలా చేస్తున్నారని విమర్శించారు.

సూయజ్ కంపెనీ బోర్డులో ప్రతినిధులు బ్రిటిషు ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులే. నావికుల చెత పని మాన్పించి, రవాణా సరిగా జరగడంలేదనీ, ఈజిప్టు ఆటంక పెడుతోందనీ సాకులు చెప్పి బలప్రయోగం చెయ్యాలని బ్రిటన్, ఫ్రాన్సులు ఎత్తు వేస్తున్నాయన్నారు.

వారి నిజ ప్రమాదకరంగా ఉన్నదని బ్రిటిష్ ఫ్రెంచి ప్రధానులు ప్రకటించినందుకు విమర్శిస్తూ, ఈ ప్రమాదానికి బ్రిటన్ ఫ్రాన్సులదే బాధ్యత అని శ్రీ సబ్రీ అన్నారు.

శ్రీ మెండేస్ ప్రతిపాదించిన డలెస్ పథకం సమితి నియమాలకు అంతర్జాతీయ న్యాయానికి విరుద్ధం అన్నారు.

సైప్రస్‌కోసం నాడా ఇదొ మిప

బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలను సైప్రస్ లో కేంద్రీకరించడానికి కారణం, సైనికరీత్యా సైప్రస్ బ్రిటనుకు ఎంతముఖ్యమో ప్రదర్శించుదుకోవాలనే కోరికేనని శ్రీ నాసర్ ఒక గ్రీక్ పత్రికలో గోష్ఠిలో అన్నారు.

సైప్రస్‌కు స్వపరిపాలన యివ్వకుండా ఎగనామం పెట్టడానికి కూడా యీ ఎత్తు పనికివస్తుందన్నారు. సైప్రస్ ప్రజల ఉద్యమాన్ని ఈ జిప్టు సమర్థిస్తున్నదన్నారు.

కాని ఈజిప్టుపై దౌర్జన్యం జరిపినట్లయితే అటాంటక్ నుంచి హిందూమహాసముద్రంవరకూ దేశాలన్నీ ఎదిరించగలవన్నారు.

బలవంతపు దురాక్రమణకు సూయజ్ కంపెనీ తుది చిహ్నం అని శ్రీ నాసర్ అన్నారు. సమకి అంతర్జాతీయ దురాక్రమణకు ఈజిప్టు ఎంతమాత్రం సన్నద్ధం కాదన్నారు.

బ్రిటన్ ఫ్రాన్సుల సన్నాహాలపై ప్రశ్నకు జవాబిస్తూ, ఏది సంభవించినా సరే ఎదిరించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

నాసర్‌పై ఎత్తు

న్యూయార్క్, సెప్టెం 12: సూయజ్ సమస్యపై రాయబార సంఘ నియామకంకోసం 68 దేశాలకు ఆహ్వానంపంపి, శ్రీ నాసర్ పాశ్చాత్యులకంటే ముందే పై ఎత్తు వేశారని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

ఈజిప్టు ఈ ఆహ్వాన సమాచారాన్ని సమితి కార్యదర్శికి తెలియజేసిన పాశ్చాత్యుల ఎత్తులను భగ్నం చేశారని కొందరి అభిప్రాయం.

పాశ్చాత్యుల సైనిక వ్యూహాన్ని నిరోధించడానికి శ్రీ నాసర్ వేసిన రాజకీయ ప్రతి వ్యూహం అమోఘమైనదని వీరి ఉద్దేశం.

శ్రీ నాసర్ ఆహ్వానాన్ని తిరస్కరిస్తే, రవాణా స్వేచ్ఛపట్ల శ్రద్ధలేదనీ అకారణంగా ఆటంకాలు పెడుతున్నారనీ పాశ్చాత్య రాజ్యాలపై నిందపడుతుంది. స్వీకరిస్తే, ఇతర జలమార్గాలలో రవాణా స్వేచ్ఛ మొదలైన అనేక సమస్యలు ఉత్పన్నమౌతాయి.

అందువల్ల ఇప్పటు పాశ్చాత్య రాజ్యాలకు సమితిలో చర్చ ప్రతిపాదించడం తప్ప మార్గాంతరం లేకుండా పోయింది.

అరబ్ రాజ్యమండలి సమావేశం

కైరో, సెప్టెం 12: సూయజ్ సమస్యపై అరబ్ రాజ్యమండలికి చెందిన దేశాలన్నీ ఈజిప్టును బలపరుస్తున్నటు తీర్మానించడంకోసం సోమవారంనాడు మండలిని సమావేశపరుస్తున్నారు.

ఈజిప్టు రష్యాలమధ్య నౌకాయానం

పారిస్, సెప్టెంబర్ 12: ఈజిప్టు నుంచి రష్యాలో నల్లసముద్రం రేవులకు నేరుగా నౌకలను నడిపే సంస్థను ఏర్పాటు చేశారనీ, అప్పజే ఈజిప్టు పత్తిని రష్యా దిగుమతి చేసుకుని, ఈజిప్టుకు గోధుమ, పెట్రోలు ఎగుమతి చేస్తున్నదనీ మాస్కో రేడియో తెలుపుతోంది.

జోర్డాన్ సరిహద్దులో ఇజ్రేల్ సైనికులు

అమ్మాన్, సెప్టెంబర్ 12: ఇవాళ ఉదయం పెద్ద ఇజ్రేల్ సైనికబలగం ఒకటి హిబ్రాన్‌వద్ద సరిహద్దుదాటి జోర్డాన్ సరిహద్దులోకి ప్రవేశించిందనీ, అక్కడొక జోర్డాన్ పోలీసు చౌకీపై తుపాకులు కాల్చివంగువల్ల తొమ్మిదిమంది మరణించారనీ అరబ్ సైనిక దళాధికారి ఒకరు తెలుపుతున్నారు.

ఈజిప్టు అహ్వానానికి అరబ్‌ల స్వీకారం

కైరో, సెప్టెంబరు 11: అంతర్జాతీయ రాయబార సంఘ నియామక సూచనకు జోర్డాన్ సిరియా, ఆఫ్గనిస్తాన్‌లు ఆమోదిస్తున్నాయని అధికారిత్యా తెలుస్తోంది.

నిజంగా శాంతినే కాంక్షిస్తే...

లండన్, సెప్టెంబరు 11: నిజమైన శాంతికాముకులు ఎలాంటి దురాక్రమణ సైనా ఒక్క క్షణంలో ఆపుచేయగలరని రష్యా అధ్యక్షుడు శ్రీ క్రిమెంతి వోరోషిలోవ్, మాస్కోలో బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు. యీ పనిచేసేటి ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్న ఇండోనీషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో హాజరయ్యారు.

జపాన్‌లో ఆత్మాధిపతులు శాంతికోరేవారే, కాని యుద్ధ సన్నాహ కార్యక్రమాలను మాత్రం ఎవ్వరూ విడిచిపెట్టడంలేదనీ, ఇక ప్రపంచంలో బలపరిత్వానికి చోటులేదనీ, అణుబాంబులద్వారాకాక, స్నేహపూర్వక హృదయాలతో సహకారం సాధించాలనీ ఆయన అన్నారు.

ఇండోనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో మాట్లాడుతూ బలప్రయోగానికి ఇండోనీషియా బద్ధ విరోధి అన్నారు.

యూరోపియన్ నావికులకు ఆదేశం

పారిస్, సెప్టెంబరు 11: సెప్టెంబరు 14.15 తేదీలలో సూయజ్ కాలువ రవాణాలో ఉద్యోగం విరమించవచ్చునని సూయజ్ కాలువ కంపెనీ ఉద్యోగులందరికీ ఆదేశమిచ్చింది.

అవసరమైతే రాయబార కార్యాలయాల సహాయంతో స్వదేశాలకు వచ్చెయ్యమని కూడా ఆదేశించింది.

ఈజిప్ట్ కాక ఇతర దేశాలకు చెందిన ఉద్యోగులు 165 మంది నావికులు ఉన్నారు. వీరిలో 61 మంది బ్రిటిష్, 58 మంది ఫ్రెంచి జాతీయులు.

వీరిలో 50 మంది సెలవులో వున్నారు. కొందరు సెలవునుంచి తిరిగి పనిలో చేరి చేరలేదు.

ప్రస్తుతం 40 మంది ఈ జిప్టియన్ నావికులు పనిచేస్తున్నారు.

నావికులు కాక ఇతర యూరోపియన్ ఉద్యోగులుకూడా పనివదిలిమంది గలరని తెలుస్తోంది.

ఈ ఉద్యోగుల తిరుగుప్రయాణం ఎలా ఈజిప్టునుంచి ఇతర దేశాలకు పంపనియ్యకూడదని ఈజిప్టు ప్రభుత్వం అజ్ఞ ఇచ్చినట్లు తెలుస్తోంది.

నావికులను ఉపసంహరిస్తే

లండన్, సెప్టెంబరు 12: బ్రిటన్, ఫ్రాన్సులు నావికులను ఉపసంహరించి వేసినట్లయితే, అందువల్ల సూయజ్ లో అయ్యే అలస్యానికి, ఇతరమైన బాధలకు అన్నింటికి పశ్చిమ రాజ్యాలవారే బాధ్యత వహించవలసి వుంటుందని కయిరో రేడియో వేడు స్పష్టంగా ప్రకటించింది.

పాత సూయజ్ కాల్వ కంపెనీ బ్రిటన్, ఫ్రాన్సుల ప్రోత్సాహంతో నావికులను ఉపసంహరించడానికి పూనిక వహించారు. ఈ శాఖ మేనేజరు పాక్ రేమాండ్ నేడు ఈజిప్టు సూయజ్ కాలువ కంపెనీ ఉపాధ్యక్షుడైన శ్రీ మహమ్మద్ యూనస్ సలకుతోని కలుసుకొని ఈ కాల్వలో పనిచేస్తున్న బ్రిటిష్, ఫ్రెంచి, డచ్, నార్వేజియన్, ఇటాలియన్ నావికులు పనులు విరమించుకోవాలన్న భావంలో వున్నారని, అందుకు తగు ఏర్పాట్లు చెయ్యవలసిందని చెప్పాగు. ఈ ఏర్పాటు చెయ్యడానికి ఈజిప్టు ఆమోదిస్తున్నది. వారు వెళ్లడానికి తాము ఎటువంటి అభ్యంతరమూ పెట్టేదిలేదని ఈజిప్టు అధికారులు అంటున్నారు. శ్రీ మహమ్మద్ యూనస్ స్వయంగా ఈ హామీని, రేమాండ్‌కు ఇచ్చారు.

ఇప్పటికు ఈ కాల్వలో 526 మంది విదేశీ నావికులు పనిచేస్తున్నారు. ఇందులో 311 మంది ఫ్రెంచి వారు; 72 మంది బ్రిటిష్‌వారు; 70 మంది గ్రీకులు; 17 మంది స్కాండినేవియన్‌లు; 15 మంది లెబనాన్ వారు; 16 మంది డచ్చివారు, బెల్జియన్‌లు; 10 మంది యుగోస్లావ్‌లు; ఇద్దరు అమెరికన్‌లు;

మొక్కదమ్ అబ్దుల్లా ఎల్ హబాషి అనే వ్యక్తి ఫ్రెంచి పౌరుడుగా ఈ నావికులలో వున్నారు. ఇప్పుడు ఆయన ఆ ఫ్రెంచి పౌరసత్వాన్ని వదులుకొని ఈజిప్టు పౌరసత్వం పుచ్చుకున్నారు. సూయజ్ కాల్వ నావికుడుగా వుండిపోవడానికి నిశ్చయించుకున్నారు.

ఇక ఆసియా దేశాలనుంచి చాలా మంది అనుభవజ్ఞులు ఈజిప్టులో పనిచేయడానికి పరిఖాస్తులు పంపుతున్నారు. భారతదేశంనుంచీ మలయానుంచి దరఖాస్తులు వెడుతున్నాయి. మలయా నుండి కెప్టెన్ మహమ్మద్ సయద్ ఇలియాస్, కెప్టెన్ అబుల్ రహ్మాన్‌లు ఇటు దరఖాస్తులు పంపారు. ఇందులో కెప్టెన్ సయద్ మలయా నౌకోద్యోగుల సంఘం కార్యదర్శి; ఆయన ఈ జిప్టులో నావికులుగా పనిచేసే మలయనీల కోసం గాలిస్తున్నారు.

ఇక బ్రిటన్, ఫ్రాన్సులు చేస్తున్న పనిని చూచి బ్రిటిషు భీకరాకంపేనీలు కూడా చెదరడం లేదు. ఆ కంపేనీలు తమ పనిని మామూలుగా చేసుకుపోతున్నాయి. రేట్లలో మార్పులు గూడా చెయ్యడం లేదు.

తీరా బ్రిటిష్ నౌకలు స్వేచ్ఛగా వెళ్తున్నాయి

సూయజ్ కాల్వలో ఓపెలుమూలుగా నే పోతున్నాయి. జరిగిన 24 గంటలలోను 40 నౌకలు ఈ కాల్వగుండా వెళ్లాయి ఇందులో 11 బ్రిటిషునౌకలు 5 అమెరికా నౌకలు, 5 ఫ్రెంచి నౌకలు గూడా వున్నాయి

కయిరోలో తమ విమానాలను ఆపరాదని ఫ్రెంచివారు ఒక నిరయం చేసుకున్నారు. బ్రిటిషువారు ఇంకా అట్లు నిర్ణయం చేసుకోలేదు. ప్రస్తుతంతమకు అటువంటి ఆలోచన లేదని బ్రిటిషు విమానాల కంపెనీలవారుఅంటున్నారు.

ఈ సంవత్సరం ఈజిప్టులో ప్రతి పంటకు తానే సహాయం చేస్తానని విదేశాలవారి బ్యాంకుల సహాయం అవసరమని మిశ్రా బ్యాంకు ప్రకటించింది.

ఇటలీ హర్షించదు

వాషింగ్టన్, సెప్టెంబరు 13: ఇటలీ రాయబారి మారియో జోసిం నేడు సూయజ్ వ్యవహారాన్ని గురించి జాన్ ఫాస్టర్ డలెస్‌తో 50 నిమిషాలపాటు మాట్లాడారు.

ఈ సందర్భంలో ఆయన తన విదేశాంగమంత్రి పంపిన ఒక సందేశాన్ని డలెస్‌కు అందజేశారు.

ఆ సందేశంలో ఏమివున్నదీ ఆయన చెప్పడంలేదుగాని, సూయజ్ వ్యవహారంలో ఆయుధ బలప్రయోగాన్ని ఇటలీ హర్షించదనిమాత్రం ఖచ్చితంగా చెప్పారు.

ఒంగోలులో హెచ్చించినపన్నులు

ఏప్రిల్ నుంచి వసూలు చేయాలని నిర్ణయం

ఒంగోలు, సెప్టెంబరు 11: ఈ పురపాలక సంఘంలో యీమధ్య ఎన్నికలు జరిపిన పన్నులను 1956-57 మొదటిఆర్థికసంవత్సరం నుంచి వసూలు చేయాలని, కమీషనరు చేసిన ప్రతిపాదనను నిన్న ప్రత్యేక సమావేశంలో చర్చించి, ప్రత్యేకంగా మొదటి ఆరు సంవత్సరాల పన్నులు తగ్గిస్తూ జారీచేసి. 1 4 56 నుండి వసూలు చేయడానికి కమీషనరుకు అధికారమిస్తూ తీర్మానించారు.

ఐదేళ్ల కొకసారి జరిపే పన్నుల పునర్నిర్ణయంలో, ప్రత్యేకాధికారి కొన్ని అంశాలను వదిలివేసిన విషయంకూడా యీ సమావేశంలో చర్చకు వచ్చింది.

కాలికట్టు, సెప్టెంబరు 11: కేరళ రాష్ట్రం నిర్మాణం కాకముందే 50 వేల టన్నుల ధాన్యం నిల్వచేసేందుకు వీలుగా ఒక గిడ్డంగిని ఇక్కడ కట్టాలని కేంద్ర ప్రభుత్వం అలోచిస్తున్నది. ఈ విషయాన్ని కేంద్ర ఉప ఆహార మంత్రి శ్రీ కృష్ణప్ప నేడు విల్లడి చేశారు.

కాశ్మీర్ పై పాక్ అధికారం

శ్రీ సురావర్దీ ప్రకటన

కరాచీ, సెప్టెంబర్ 12: భారత పాకిస్తాన్ కేంద్రాల సుహృద్భావసంబంధాలకు కాశ్మీర్ సమస్య ప్రతిబంధకంగా తయారైందని పాకిస్తాన్ ప్రధాని శ్రీ హెచ్. యస్. సురావర్దీ చెప్పారు నేడిక్కడ పాకిస్తాన్ ప్రధాన సంస్థలు గూడా యీ పత్యాన్ని గుర్తించారనీ, తన ప్రభుత్వం కాశ్మీర్ ప్రజలను భంగపరచదనీ ప్రధాని అన్నారు.

వీరింకా యిలా చెప్పారు. కాశ్మీర్ పై పాకిస్తాన్ హక్కును భారతీయులు ప్రభుత్వమూ గూడా గుర్తించాలి.

"స్వేచ్ఛగాను, న్యాయంగాను జరిగే జనవాక్య నిర్ధారణలాంటి ప్రజాస్వామ్య విధానం ద్వారా కాశ్మీర్ సమస్య శీఘ్రంగా పరిష్కారం కావాలని పాకిస్తాన్ వాంఛిస్తున్నది.

"ఈ సమస్య యింతవరకు ఆపరిష్కృతంగా నిలిచి పోవటం విచారకరం.

"పిడుగులు పడ్డప్పటికీ కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారాన్ని లభింప జేయటానికి మనం పనుదీయం. భారతదేశం న్యాయ మార్గాన్ని స్వీకరిస్తుందని ఆశిస్తున్నాను. కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగల పక్షంలో భారతదేశంతో అద్భుతమైన స్నేహ సహకారాలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నది."

విదేశాంగ విధానం

ప్రపంచంలో అన్నిరాజ్యాల పట్ల సహృదయతను ప్రదర్శించటం తన ప్రభుత్వం అనుసరించదలచిన విదేశాంగ విధానానికి ప్రాతిపదిక అని శ్రీ సురావర్దీ అన్నారు. ఇరుగు పొరుగు దేశాలతో ముఖ్యంగా నుసిం రాజ్యాలతో స్నేహ సంబంధాలను అభివృద్ధిపరచుకోవాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు పాకిస్తాన్ ప్రధాని చెప్పారు.

"విజ్ఞానాన్వేషణకు పాకిస్తాన్, ప్రపంచరాజ్యాలను ముఖ్యంగా ఇరుగు పొరుగులను అర్థిస్తుంది.

"పాకిస్తాన్ భోగభాగ్యాలతో తులతూగాలని మనస్సు తీవ్రంగా ఆరాటపడుతున్నది" అని శ్రీ సురావర్దీ అన్నారు.

వీరు ప్రసంగించిన అర్థగంటలో చాలా సేపు అవినీతి, ఎన్నికలు తదితర జాతీయ సమస్యలపై మాట్లాడారు.

అల్పసంఖ్యాకులకు న్యాయంజరుగుతుందని ప్రధాని హామీయిచ్చారు.

పాక్ జాతీయసభ సమావేశం

ఢాకా, అక్టోబర్ 8-వ జాతీయ సభ సమావేశం అవుతుందని కొత్త ప్రధాని శ్రీ సురావర్దీ పత్రికా విలేకరులతో చెప్పారు.

మంత్రివర్గంలో ఇంకా యిద్దరు మంత్రులను చేర్చుకోవటం జరుగుతుందనీ వీరిలో ఒకరు మహమ్మదీయేతరుడు ఉండగలడనీ వీరన్నారు.

చలినీళ్లకు వేడినీళ్లు

అనిఫ్‌నగర్ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో కృషి

హైదరాబాదు, సెప్టెంబరు 13: 1955 ఆగస్టులో హైదరాబాదు కు చేరువలోవున్న అనిఫ్‌నగర్ లో నగర కుటుంబ సంక్షేమ పథకంక్రింద ఒక అగ్గిపెట్టెల ఫ్యాక్టరీని నెలకొల్పారు.

ఈ పథకం క్రింద మొదటి అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ న్యూఢిల్లీకి చేరువలోని నజఫ్‌గర్ లో నెలకొల్పారు. ఆ తర్వాత విజయవాడలో ఒకటి, పూనాలో మరొకటి నెలకొన్నాయి

ఇవిచిన్నరకంపరిశ్రమలను సహకార పద్ధతులపై ప్రోత్సహించడానికి వాణిజ్య పారిశ్రామిక కార్యక్రమంలోని అంతర్భాగాలు. పారిశ్రామిక, నగరప్రాంతాలలోని క్రింది మధ్యతరగతి కుటుంబాలలోని స్త్రీల సముద్ధరణకు కేంద్ర సంస్థ యీ కార్యక్రమాలను అమలు జరుపుతున్నది.

అనిఫ్‌నగర్ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో 500 మంది స్త్రీలు, సగం మంది ఫ్యాక్టరీలోను, మిగతా సగం మంది ఇళ్లవద్ద కూర్చునీ, పనిచేయడానికి ఏర్పాట్లు చేశారు. అసలు ఫ్యాక్టరీలో సుమారు 300 మంది స్త్రీలు పని చేయవచ్చును. పండర్ గూడాలో 1956 మేలోనూ గోల్కొండలో 1955 జూలైలోనూ పారిశ్రామిక సహకార సంస్థ శాఖలు నెలకొల్పారు. మొత్తం మూడు చోట్ల కలిపి 1500 మంది స్త్రీలు పని చేయవచ్చును, వారు రోజుకు సగటున 1500 గ్రోసుల అగ్గిపెట్టెలను తయారు చేయవచ్చును. అనిఫ్‌నగర్ సహకార సంఘంలో సభ్యులుగా చేరిన 450 మంది స్త్రీలలోను మా జీ పైనికుల కుటుంబాలకు చెందినవారు, సుమారు లు అధ్యాపకులు, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు చెందినవారు వున్నారు. అగ్గిపెట్టెల తయారీలో మూడు నెలల ప్రాథమిక శిక్షణ అనంతరం అగ్గిపెట్టెల ఉత్పత్తిని వారికి అప్పగించారు.

ఇప్పుడు అనిఫ్‌నగర్ లో రోజుకు 200 గ్రోసుల అగ్గిపెట్టెలు తయారవుతున్నాయి. ఆ అగ్గిపెట్టెల అమ్మకం ఒక పలుకుబడిగల వ్యాపారికి అప్పగించారు. అగ్గిపెట్టెల అమ్మకం రోజు రోజుకూ పెరుగుతున్నది. ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిని ప్రారంభించి ఎప్పటినుంచీ 1956 మే వరకూ, కార్మికుల జీతాల క్రింద రూ 8862, శిక్షణ పొందుతున్న వారికి ఉపకారవేతనం క్రింద రూ. 14 వేలు వ్యయమైనాయి.

సంపాదక లేఖలు:

క్రీస్తుబోధలకు ప్రాతికూల్యంలేదు: విదేశీ ప్రాబల్యాలకే

ఆర్యా! 4.9.56 నాటి ఆంధ్రపత్రికలో ప్రకటించిన శ్రీ వింజమూరి అనంతాచారిగారి లేఖను చూచాను. వారు ఆ ఉత్తరంద్వారా అనేక మైన అమూల్య విషయాలు పాఠకులకు పరిచయం చేశారు. ఈ సందర్భంలో ఇంకా కొన్ని సంఘటనలను పాఠకుల దృష్టికి తీసుకువస్తున్నాను.

మతానికి రాజకీయాలకు గల సంబంధాలు, మన గురుదృష్టపథాత్తు మన రాజకీయాలు చెడిపరకు మతిరీత్యా నే పీడింపబడుతున్నాయి. ఎంతమంది రాజకీయనాయకులు ఈ విషయాన్ని కొదినుకుంటున్నా, ఈ విషయం వేలిపాతుకుంది. లేకపోతే, మిగతా విషయాలు అలా ఉంచి, శ్రీ అబుల్ కలాం అజాద్ విశాలాంధ్ర నిర్మాణానికి వ్యతిరేకించటానికి కారణమేమిటి? హిందూమతము, హిందూ పురాణాలు మొదలైనవి భారతదేశంతో పెనవేసుకున్నాయి. భారతదేశం బ్రష్టమయితే హిందూమతమే ఉండదు మిగతా మతిస్థుల దృష్టిగాని, మిగతా మతములు గాని అలాంటి పరిస్థితిలో లేవు. కాబట్టి ఈ సమస్య హిందువులకు, మన దేశానికి జీవన్మరణ సమస్య. మనం ఇది మత సమస్యలే అని లేలిక చేయకూడదు. ముస్లింలీగ్ విప్లవ రాజకీయాలను రుచి చూచిన మనకు, కేవలం ఒక మతిస్థులు అధికంగా ఉన్నారు కారణంచేత ఆ భాగాన్ని దేశంనుంచి విభజించాలి అనే ఆవాస్తవిక సిద్ధాంతానికి లొంగిపోయిన మనకు ఇది ఇంకా చాలా ప్రమాదము. కాబట్టే ఈ వై

ఇటీవల హనుమాన్ పాలెం ప్రాథమిక పాఠశాల నూతనభవన ప్రవేశోత్సవం శ్రీ కలూరి చంద్రమౌళి జరిపారు. పంచాయతీ సభ్యులవద్ద తానికి బహిరంగసభలో సమాధానమిస్తున్నారు. వారి కుడివైపున జిల్లా కలెక్టరు భగవాన్‌దాసు, ఎడమవైపున జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెలిగళ్లి సత్యనారాయణరావు, శ్రీ పుతుంబాక శ్రీ రాములు.

అవకాపల్లి వైశ్య యువజనసంఘపు నూతన భవన ప్రారంభోత్సవం శ్రీ కొప్పరం సబ్‌జడ్జి శ్రీ బొడ్డు రంగ బలపతిరావు జరిపారు. (ఎడమనుంచి) శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు, శ్రీ రంగ బలపతిరావు, శ్రీ తాటికొండ నూకయ్యశెట్టి, శ్రీ గ్రంధి రంగారావు.

హీరాఖుడ్ ప్రాజెక్టు రిజర్వాయరు నుంచి ఈనెల 7 వ తేదీన మొదటిసారిగా బార్లార్ కాలువ ద్వారా నీరు వదిలారు. ఈ ఉత్సవానికి ఈ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీ యం. యస్. తిరుమలఅయ్యంగార్ ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రదేశ్ లేబరుపార్టి కార్యవర్గ సభ్యులు. 9-9-56 పొన్నూరు రమణారి బంగళాలో జరిగిన కార్యవర్గ సమావేశం సందర్భమున తీసిన చిత్రం. ఎడమనుంచి కుడికి ముందు వరుసలో నిలుచున్నవారు: శ్రీయుతులు కోనాడ సూర్యప్రకాశరావు, పసుమర్తి దేవదానం, కె. లాకోబు, టి అమృతరావు (ప్రధాన కార్యదర్శి) శీలం కోటయ్య, ఎస్. ఇ. మనోహరం (అధ్యక్షులు) సి. ప్రకాశరావుగార లున్నారు.

రవాణాకు ఎద్దుబళ్లను ఉపయోగించాలి!

రైళ్లు బాగా చేయలేవని శ్రీ ఫిరోజ్ గాంధీ సలహా

ఢిల్లీ, సెప్టెంబరు 12: ద్వితీయప్రణాళికలోని అధికోత్పత్తిని పూర్తిగా రైలుబండ్లు రవాణా చేయలేవనీ, అందువల్ల రవాణాకు ఎద్దుబండ్లను వినియోగించాలనీ లోక్‌సభలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికపై మాట్లాడుతూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఫిరోజ్ గాంధీ అన్నారు.

ఆయన ఇలా అన్నారు: "రైల్వేలలో అవసరమైనపరికరాలు సాధనాలు ఉన్నాయి. కాని వీటిని నడపడానికి తగిన సమర్థులులేరు. ఇందువల్ల ద్వితీయ ప్రణాళికలోని ఉత్పత్తి వస్తువుల వన్నిటినీ రైల్వేలు రవాణా చేయలేవు. అందువల్ల ఇందుకు ఎద్దు బండ్లను ఉపయోగించడం మంచిది. ఇప్పుడు కూడా ఎద్దు బళ్లు దేశంలో అనేక వస్తువుల రవాణాకు ఉపయోగపడుతున్నాయి వీటిని అభివృద్ధిచేసి, రవాణాకు ఉపయోగించడం మంచిది."

"రైల్వేలలో ఎక్కడో ఏదోలోపం ఉంది. ప్రస్తుతం రైల్వేలు పని చేసున్న తీరు చూస్తే, ద్వితీయ ప్రణాళిక రవాణాను అవి నిర్వహించలేవని కన్పిస్తుంది. అందువల్ల రైల్వేల శక్తిని అభివృద్ధి చేయడమే కాకుండా, ఎద్దు బండ్లను కూడా అభివృద్ధి చేయాలి. కాని ఎద్దుబండి అభివృద్ధికి తగిన అవకాశాలను ప్రణాళిక సంఘం సూచించలేదు. ఇది ఎంతో విచారించవలసిన విషయం. దేశంలో ప్రతిరోజూ మరమ్మత్తుల్లో ఉన్న వైతే మరమ్మతులకు పడుతున్న వైతే మొత్తం 14,8556 రైలు పెట్టెలు మరమ్మత్తుల్లో ఉంటున్నాయి. ఈ సంఖ్యను సుమారు మూడోవంతుకు తగ్గించవచ్చు. పైగా ఈ వాగనులలో జరుగుతున్న ప్రయాణంచూస్తే, ఆశ్చర్యం వేస్తుంది. ఈ విషయంలో తగినచర్యలు తీసికోకపోతే, ద్వితీయ ప్రణాళిక విఫలం అవుతుంది."

"ఈ పెట్టెల కదలికను గురించి అందవాల సంఘం కూడా విశదంగా విమర్శించింది. "రైలు పెట్టెల కదలిక సాగుతూనే ఉండాలి" అన్న యుద్ధకాలపు నినాదాన్ని ఇప్పుడు ఆచరణలో పెట్టాలి. ఎయిర్ కండిషన్ జనతా ఎక్స్‌ప్రెస్ బళ్ళను ప్రత్యేక పెట్టెడింకన్నా, సామాన్యబళ్ళను సరాగా కదలించాలి. ప్రస్తుతంలా ఇంజన్ పని చేయడానికి అవరోధాలు రాకూడదు. మరుగుతున్న నీటినుంచి బాయిలర్‌కు ప్రమాదంరాకుండా తగు చర్యలను తీసికొనడానికి ప్రభుత్వంలో అవరణలో ఉన్న విధానాలను అవలంబించాలి"

శ్రీ యస్. మోరే (స్వ): పారిశ్రామిక వ్యవసాయోత్పత్తులకు మధ్య ప్రణాళికాసంఘం సమన్వయం కుదర్చలేక పోయింది. వ్యవసాయ అభివృద్ధికి నైనాలో నూడిరిగా సహకార వ్యవసాయ విధానాలను అవలంబించాలి.

శ్రీ యం. యస్. సుబ్రహ్మణ్యస్వామి (ప్ర.-సో.): లఘు పరిశ్రమలను అభివృద్ధిచేయాలి. ఇందువల్ల భారీ పరిశ్రమలలోకన్నా ఎక్కువ మందికి ఉద్యోగాలు చూపించవచ్చు.

శ్రీ జైనూర్య (స్వ): నైనాలోవలె పెద్దప్రాజెక్టుల నిర్మాణంలో మనుష్యశక్తిని ఉపయోగించాలి అనవసరంగా విద్యుచ్ఛక్తియంత్రాలను దిగుమతి చేసికోకూడదు.

శ్రీ కె. వి. పాటిల్ (కాం): పంచవార్షికపరిశ్రమను సహకార పద్ధతిలో ప్రభుత్వమే నిర్వహించాలి.

శ్రీ రఘువీర్ సాహే (కాం): జాతీయ విస్తరణ, జాతీయాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణను ఒకమంత్రి ఆధ్వర్యంలో ఉంచాలి.

శ్రీ టి. టి. పున్నూస్ (కమ్యూ): దక్షిణాది రాష్ట్రాలను ప్రభుత్వం అశ్రద్ధచేస్తోంది. కేరళలో చేపల పరిశ్రమను నెలకొల్పాలి.

పరిశ్రమలకు అధిక మొత్తాలు

ప్రణాళికా సంఘ పరిశీలన

ద్వితీయ ప్రణాళికలో భారీ, నిత్యవాడక పరిశ్రమల పెట్టుబడులను అధికం చేయడానికి ప్రణాళికా సంఘంపరిశీలిస్తోందని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ప్రభుత్వం నెలకొల్పే మూడు ఉక్కు నిర్మాణాలలోను పెట్టుబడి అరవైకోట్లు, భారీయంత్రాలపై నూరు కోట్లు, మూడు త్రివ్వకానికి ముప్పదికోట్లు, అణుశక్తి ఉత్పత్తికి యాభైకోట్ల రూపాయలు పెరగవచ్చు. ఐతే నిత్యవాడక పరిశ్రమలలో ఎంతమొత్తం పెరిగేదీ నిశ్చయంగా చెప్పలేము. కాని కొంత పెరుగుతుందని మాత్రం చెప్పగలను. రాష్ట్రాల బుణాలు పూర్తిగా వసూలుకావడం ఈ సంవత్సరంలో ఒక శుభసూచన. ఇందువల్ల రేలింగేమంటే, ప్రణాళికకు ప్రజలతో డ్వాటును తిప్పివగా అందజేశాము. క్రొత్తపన్నులవల్ల వచ్చిన ఆదాయం కూడా సంతృప్తికరంగానే ఉంది.

ఐతే పన్నులు వేయడంలో అన్ని మార్గాలు పూర్తి అయిపోలేదు. కాని ఈ విషయంలో ఎంతో జాగ్రత్త తీసికోవాలి: అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నకాలంలో లోటు ఆర్థికవిధానం ఉండకూడదేమో. ఐతే, దీనిని ప్రాథమిక అవసరాల ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం తీసికొన్న చర్యగా గుర్తించాలి."

"ద్వితీయ ప్రణాళికలో ప్రజలను తమతో పాటు ముందుకు తీసికొనిపోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది నిజంగా సాహసకార్యమే. ఐతే ఈ కార్యక్రమం వచ్చే ఐదు సంవత్సరాలకు మాత్రమే సంబంధించి కాదు. ఆర్థిక పరిస్థితి చక్కబడిందని ప్రభుత్వం భావించేవరకూ ఈ అనేక పంచవర్ష కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయి. ఈ ప్రణాళికను కొన్ని విషయాలలో ఆదరించలేమని మనం ఇప్పుడు భావిస్తున్నాం. ఇలాంటి పనులను మూడో ప్రణాళికలో కూడా కొనసాగిస్తారు. మూడో ప్రణాళిక లక్ష్యాలను ఇప్పుడే నిర్ణయించే స్థితిలో లేము."

ప్రాథమిక పరిశ్రమలలో పెట్టుబడి అధికం చేయాలనీ, ఉత్పత్తిని పెంచాలనీ చేసిన సూచనలకు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు. "ఉత్పత్తిని తగించాలన్న ప్రసక్తేలేదు. జాతీయదాయాన్నీ, ఉత్పత్తి సాధనాలనూ వీలైనంతవరకు ఉపయోగించి ఉత్పత్తి చేయాలని ప్రణాళిక ఉద్దేశం. ఇందులో ప్రాథమిక పరిశ్రమలకు అవసరమైన మొత్తాన్ని కేటాయిస్తారు. మనం తక్కువ జీవితి ప్రమాణం నుంచి ప్రారంభం ఔతున్నాము.

జనాభా అభివృద్ధి పొందే సమయంలో ఈ ప్రమాణాలను స్థిరంగా ఉండడానికి కొంత ఉత్పత్తిని వినియోగించాలి జీవితి ప్రమాణాలను నిలపడం చాలా ముఖ్యమైన విషయం. తరవాత, వీటి అభివృద్ధి విషయం వస్తుంది."

"ప్రథమ పంచవర్ష ప్రణాళికవల్ల ప్రజలకు మేలు కలగలేదు అనడంలో సత్యంలేదు. నామటుకు నేను అనేక పటణాలు, గ్రామాలు చూశాను. అక్కడి ప్రజల జీవితిప్రమాణం ఎంతగానో అధికమైంది. పాఠశాలలకు అనేకమంది తిమ పిల్లలను పంపుతూంటే, వారిజీవన ప్రమాణాలు పెరగలేదని చెప్పలేము కదా!"

క్రొత్తపన్నులకు అవకాశం లేకపోలేదు

అదనంగా వేసిన పన్నులవల్ల ప్రస్తుత ప్రమాణంలో రాబోయే ఐదు సంవత్సరాలలోనూ 885 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా. ప్రణాళికకూడా ఈ మొత్తం వస్తుందనే భావించింది ఐనా, క్రొత్తి పన్నులు వేయడానికి ఇంకా అవకాశాలు లేకపోలేదు. కాని ఈ విధానాలను గూఢంగా కంగడంలో జాగ్రత్తగా వ్యవహరించాలి.

శ్రీ నెహ్రూ రాజకోట ప్రయాణం

రాజకోట, సెప్టెంబరు 12: ప్రధాని శ్రీ నెహ్రూ మహాత్ముని జయంత్యుత్సవంకోసం (అక్టోబరు 2) రాజకోట వెళ్లవచ్చునని తెలుస్తోంది.

తిరిగి ఆవాడే అక్కడనుంచి ప్రయాణమై విమానంమీద అహమ్మదాబాదు వెళ్తారట.

పండిత డి. గోపాలాచార్యులవారి

అరువా

గర్భాశయ రోగ

ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్‌లిమిటెడ్, మ

త్వరలో విడుదల

రాజ్‌కపూరు నిర్మించిన

జాగ్‌తే రహో

ఒక నగరములోని పెద్ద భవంతిలో ఒక్కనాటిరాత్రి జరిగిన గ్రామస్థుని గాథ. - సమాజము, గౌరవము, మర్యాద అనే ముసుగులో దాగియున్న మోసము, కుట్ర అవినీతి అనువాటిని ఖండించు అసమానచిత్రము.

తారాగణం: రాజ్‌కపూర్, ప్రదీప్‌కుమార్, పహాడీ సన్యాల్, నిమ్మి, మోతీలాల్, సుమిత్రాదేవి, స్మృతి బిస్వాస్, సులోచన చటర్జీ.

రచన: డైరక్షన్

శంభు మిత్ర & అమిత్ మైత్రా

సంగీతం: సలీల్ చౌదరీ

నవయుగ రిలీజ్.

'అనాసిన్' లో

నాలుగు మందులతో

మీ బాధా విముక్తిని పొందండి



'అనాసిన్' నాలుగు మందులమిశ్రమం. ఇది మరణాలు ఇవ్వ స్థానమందు శీఘ్రమైన మిశ్రమచర్యను ఇచ్చి, నొప్పి, తలనొప్పి, జ్వరం, వళ్ళనొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రవిముక్తి నిస్తుంది.

అనాసిన్‌లో ఇవి ఉన్నవి

1. క్వినైన్: అధికశక్తివిచ్చు మరియు జ్వరనివారణ మొదలు గుణాలకు ప్రత్యేక గాంచినది, జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2. కఫీన్: అలసినవికి మరియు రిక్కిపోయినవారికు తగిన ఔషధమని నిరివిగా వాడబడుతున్నది.
3. ఫెనాసిటిన్: శీఘ్రమైన బాధ నివారణ జ్వరనివారణ యని ఖ్యాతిగాంచినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: తలనొప్పి మరియు అలాటి బాధలను పోగొట్టుటకు ఉపయుక్తమైనది.

ఈ నాలుగు మందులు వరిగా వైద్యనిమిత్తం ఔషధయోగము వలె నవిచేయును 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు కడుపును అవకతవక చేయదు. నొప్పి, తల నొప్పి జలుబుల వన్ను నొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా మరక్షితమైన మరియు దూరమైన విముక్తి కొరకుఎల్లప్పుడూ 'అనాసిన్'కే వాడండి.

లక్షలాది మందికి బాధావిముక్తిని కలిగించును.

విజయవాడ రేడియో

నవంబరు 1 నుంచి కొత్త ప్రసార యంత్రం

విజయవాడ, సెప్టెం 11: విజయవాడ రేడియో కేంద్రంలోని 25 కిలోవాట్ల కొత్త ప్రసార యంత్రం నవంబరు 1 వ తేదీనుంచి ప్రసారం ప్రారంభించవచ్చునని, ఆలిండియా రేడియో డైరక్టరు జనరల్ శ్రీ కె. సి. మధుర్ నా నిలేఖరితో చెప్పారు.

ట్రాన్సిమిటర పరీక్ష, స్టూడియోలపరికీలన అక్టోబరులో ప్రారంభమవుతుంది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో హైదరాబాదు రేడియో కేంద్రాన్ని పూర్తిస్థాయి ప్రసార కేంద్రంగా మార్చడం మవుతుందని, కూడా శ్రీ మధుర్ చెప్పారు.

ఈయన, నిన్న విజయవాడ రేడియో కేంద్రం, కార్యక్రమాల సలహా సమావేశానికి అధ్యక్షత వహించారు. క్రితం సమావేశంనుంచి, యీ సమావేశం వరకు, జరిగిన కార్యక్రమాల పరిశీలించి, ముందు కార్యక్రమాల విషయం చర్చించారు. సాహిత్య సంధాని కార్యక్రమంలో పాల్గొనడానికి సుప్రసిద్ధపండితులను, పరిశోధకులను ఆహ్వానించాలని, వారు కవి ప్రసంగాలను వృత్తిగా అవలంబించిన వారిచే ప్రదర్శనాలు చేయించాలని, వారి సంగీత ప్రావీణ్యం ఎక్కువ అయ్యేట్లు చూడాలని, నిర్ణయించారు.

ఆరోగ్యవంతులైన పిల్లలు ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానము చేయుదురు

"అది ప్రతిదిన" మలినములోని క్రిములను కడిగివేయును!



• మనకు ప్రతిదినం తొర్కపడే మామూలు మురికిలో క్రిములున్నాయి. మనలో ప్రతివారికీ యీ క్రిములవల్ల రోగాల ప్రమాదం వుంది. అందుచేతనే చాలామంది ఆరోగ్యవంతులగు జనులు లైఫ్‌బాయ్ సబ్బుతో మురికిని మరియు క్రిములను రోజూ కడిగివేసుకొనుటవల్ల తమ ఆరోగ్యమును కాపాడుకొనుచున్నారు — అది ఆరోగ్యవంతమైన హాయిని గలిగించును.

భారత దేశంలో తయారుచేయబడినది

L 257-X94 TL

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras. 1. Editor S. Sambhu Prasad.